నిష్పక్షమైన వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
# నేటిధాత్రి ®
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 03-07-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 78 రూ॥ 6.00



# 7 నెలలు”... “70 మార్కులు”!

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive




## “రేవంత్ పాలన సూపర్

## పరుగులు పెడుతున్న పాలన!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888





- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం. రేవంత్ రెడ్డి.
- అటు పీసిసి... ఇటు సీఎం గా ద్విపాత్రాభినయం.
- శాసనసభ ఎన్నికలలో పార్టీని విజయ తీరాలకు చేర్చి...
- పార్లమెంటు ఎన్నికలలో సముచితమైన స్థానాలు గెలిపించి
- అందరి మన్ననలు పొందుతూ...
- అందరినీ కలుపుకుపోతూ..
- పార్టీని పటిష్టపరుస్తూ...
- పాలనను సరికొత్త పంథాలో సాగిస్తూ..
- భవిష్యత్తు తెలంగాణను ఆదర్శవంతమైన బాటలు వేస్తూ..
- తెలంగాణను అభివృద్ధి నమూనాగా మలిచే ప్రణాళికలు రచిస్తూ.
- గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ...
- కాళేశ్వరం ప్రాజెక్టులు చకచకా మరమ్మత్తులు సాగిస్తూ...
- యువతకు భరోసా కల్పిస్తూ...
- తెలంగాణను ఆరోగ్య హబ్‌గా తీర్చి దిద్దే రచన చేస్తూ
- రుణమాఫీ చేసే దిశగా అడుగులు వేస్తూ...
- అవినీతిని ఊడ్చేస్తూ...
- ఆరు గ్యారెంటీల అమలు కోసం కృషి చేస్తూ..
- అభివృద్ధి, సంక్షేమాలను ఏక కాలంలో అమలు చేస్తూ

హైదరాబాద్,నేటిధాత్రి:

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన మొదలై ఏడు నెలలు పూర్తయ్యింది. ఏడు నెలల కాలంలో ఎక్కడా ప్రజలు ఎలాంటి అసంతృప్తితో లేరు. బిఆర్‌ఎస్ చేసే కృత్రిమ హడావుడి తప్ప, ఎక్కడా ప్రజా వ్యతిరేకత అన్నది కనిపించకుండా పాలనసాగించడం అంటే రేవంత్ రెడ్డి సంక్షేమపాలనకు నిదర్శనమనే చెప్పాలి. ఈ ఏడు నెలల పాలనలో రేవంత్ రెడ్డి అన్ని వర్గాలను నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. అంతే కాకుండా అటు పిసిసి.అ ధ్యక్షుడుగా, ఇటు ముఖ్యమంత్రిగా ఆయన ద్విపాత్రిభినయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. అటు పార్టీలో ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా చూసుకుంటున్నారు. అరమరికలు అన్నవి తెరమీదకు రాకుండా జాగ్రత్తపడుతున్నారు. నిజానికి కాంగ్రెస్ పార్టీ అంటేనే అంతర్గ ప్రజాస్వామ్యం ఎక్కువ. అయినా ఎక్కడా ఇప్పటి వరకు ఎవరి నుంచి అలకలు లేవు. అంతగా పార్టీని జాగ్రత్తగా నడుపుకుంటూ వస్తున్నారు. మరో వైపు పాలన పరుగులు పెట్టిస్తున్నారు. శాసన సభ ఎన్నికలను ఒక రకంగా చెప్పాలంటే ఒంటి చేత్తో ముందుకు తీసుకెళ్లారు. ఆ ఎన్నికల భాధ్యత పూర్తిగా తన భుజాల మీద వేసుకొని ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఆకట్టుకున్నారు. రేవంత్ రెడ్డిలాంటి ప్రశ్నించే నాయకుడు కావాలని తెలంగాణ సమాజం కోరుకున్నది. అనుకున్నట్లుగానే తెలంగాణ మొత్తం ఆయనకు మద్దతుగా నిలిచింది. తర్వాత పార్లమెంటు ఎన్నికల్లోనూ అనూహ్యమైన విజయమే సాదించే వాతావరణం కనిపించింది. కాని తీరా ఎన్నికల ముందు బిఆర్‌ఎస్, బిజేపిల చీకటి ఒప్పందం మూలంగా కొన్ని సీట్లు కోల్పోయినా, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వానికి సముచితమైన స్థానమే ఇచ్చారని చెప్పుకోవచ్చు. ఇక ముఖ్యమంత్రిగా అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతున్నారు. అందర్నీ కలుపుకుపోతూ, వ్యవస్థలో పాతుకుపోయిన కలుపు మొక్కలను ఏరేసుకుంటూ అవినీతి రహిత పాలన అందిస్తున్నారు. ముందు అవినీతి మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమరం సాగించడం మొదలు పెట్టారు. దాంతో అనేక మంది తిమింగలాలు బైటకు వచ్చాయి. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుకుంటూ, రాష్ట్ర రుణభారం తీర్చుతూ, ఎక్కడా సంక్షేమ పథకాలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. గతంలో ఎప్పుడూ ఉద్యోగుల జీతాలు కనీసం 15 తేదీ వరకు కూడా వచ్చేవి కాదు. కాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకటో తారీకునే జీతాలు అందేలా చర్యలు తీసుకున్నది. గత పదేళ్లలో పేరుకుపోయిన ఫైళ్లన్నీ క్లియర్ చేస్తున్నారు. పెండింగ్ పనులన్నీ చకచకా పూర్తి చేయిస్తున్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రజల ముందు వుంచుతున్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశారు.

గత పాలకులు చేసిన పాపం ప్రజలకు తెలిసేలా చేశారు. విద్యుత్ పేరుతో జరిగిన దోపిడీని కళ్లముందు వుంచారు. కాళేశ్వరాన్ని గత పాలకులు ఏటిఎం చేసుకొని ఎలా దోచుకున్నారన్నది ప్రజలకు తెలిసేలా చేశారు. వారు తప్పిదాలను సరిదిద్దుతూ, మరో వైపు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుతో ముందుకు సాగుతున్నారు. రాష్ట్ర ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కాళేశ్వరం రిపేర్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశారు. రేవంత్‌రెడ్డి అదికారంలోకి వచ్చిన మూడు నెలలకే పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఎన్నికల వాతావరణం ఎదురైంది. అటు పాలన, ఇటు ఎన్నికల నిర్వహణ రెండూ చూసుకుంటూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూసుకున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని సైతం తన భుజాల మీద వేసుకొని ఎనమిది సీట్లు గెలిపించారు. తెలంగాణను ఆదర్శవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్నారు. తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోయేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. ముఖ్యమంత్రిగా బాద్యతలు చేపట్టిన మూడు నెలల కాలంలోనే రాష్ట్రానికి 40వేల కోట్ల పెట్టుబడులు సాదించిన ఘనత రేవంత్‌రెడ్డికే దక్కతుంది. తెలంగాణ యువతకు ఉద్యోగ కల్పనలోనూ జోరు చూపిస్తున్నారు. మూడు నెలల కాలంలోనే సుమారు 30 వేల మందికి ఉద్యోగాలు అందించారు. మెగా డీఎస్సీ ప్రకటిస్తున్నారు. గత పాలకులు మూడు సార్లు గ్రూప్ వన్ నిర్వహించి నవ్వుల పాలయ్యారు. కాని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రూప్ వన్ పూర్తి చేశారు. గతంలో పరీక్షలంటేనే పదో తరగతి నుంచి ఏ పరీక్షలైనా లీకులే జరిగేవి. పశ్నాపత్రాల మూల్యాంకన కూడా సరిగ్గా జరక్క , ఎంతో మంది విద్యార్థులు నష్టపోయారు. ఒక దశలో ఒకే ఏడాది సుమారు 20 మంది ఇంటర్ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాని రేవంత్‌రెడ్డి సర్కారు వచ్చిన తర్వాత పదో తరగతి పరిక్షలో ఎలాంటి ఆరోపణలు లేవు. ఇంటర్ పరీక్షలు కూడా ఎక్కడా వివాదాలు లేవు. ఎంతో తొందరగా ఫలితాలు ప్రకటించి కూడా రికార్డు తిరగరాశారు. ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. త్వరలో గ్రూప్ టూ కూడా నిర్వహణకు ప్రభుత్వం సిద్దమైంది. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక విజయాలు ఆయన ఖాతాలో వేసుకున్నారు. ఎన్నికలను ఎంత టాస్క్‌గా తీసుకున్నారో, పాలన కూడా అంతే అంకితభావంతో తీసుకొని తెలంగాణను ప్రగతి పధంలో నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అటు రైతు భరోసా అమలు చేస్తూనే, రైతు రుణమాఫీ త్వరలో పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే రుణమాఫీ మీద మంత్రుల ఉప సంఘం ఏర్పాటు చేశారు. ఉప సంఘం నివేదిక రాగానే దాని విధివిధానాలను అనుసరించి, ఆగష్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల కళ్లలో ఆనందం నింపారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు ప్రముఖంగా విస్తృతంగా రేవంత్‌రెడ్డి ప్రజల్లోకి తీసుకెళ్లారు. తన నాయకత్వం మీద ప్రజలకు ఎనలేని విశ్వాసం కలిగించేలా చేశారు.

## ఆరు గ్యారెంటీలలో కూడా పద మూడు అంశాలు నిక్షిప్తం చేసి, ప్రజల విశ్వాసం పొందారు. గెలిచారు.

ఇక ఇప్పుడు వాటి అమలు జరుగుతున్నాయి. ఉచిత బస్సు ప్రయాణం ఏడు నెలలుగా అమలు చేస్తున్నారు. మహిళలకు తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించారు. దాన్ని ప్రతి పక్షాలు వివాదం చేయాలని సకల ప్రయత్నాలు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో కార్మికులకు అన్యాయం జరుగు తుందని లేని పోని రాద్దాందం చేసే ప్రయత్నం చేశారు. కాని పార్లమెంటు ఎన్నికల్లో అలా ప్రచారం చేసిన బిఆర్‌ఎస్‌ను తుక్కు తుక్కుగా ఓడించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగష్టు లోగా రుణమాఫీ చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పిన కేసిఆర్ పదేళ్ల కాలయాపన చేశారు. రుణమాఫీ మాత్రం మర్చిపోయారు. అందుకే రైతులు కేసిఆర్‌ను తిరస్కరించారు. రేవంత్‌రెడ్డిమీద నమ్మకం పెట్టుకున్నారు. ఎలాగైనా ఆగష్టులోగా రుణమాఫీ చేయాలన్న పట్టుదలతో సిఎం వున్నారు. మరోసారి వాయిదా పడకుండా రైతుల రుణమాఫీ చేపడితే రేవంత్ నాయకత్వం మరో పదేళ్లపాటు ఎదురులేకుండా వుంటుంది. ప్రజలు రేవంత్‌ను జీవితంలో మర్చిపోలేరు. ఎందుకంటే రుణం అనేది రైతులు గుండెల మీద కుంపటి లాంటిది. అది దిగితే రైతులకు ఎంతో ఊరటగా వుంటుంది. పైగా కొత్త రుణాలు అందేందుకు అవకాశం వుంటుంది. గత పదేళ్లు ఎదురుచూసిన రైతులకు మాఫీ జరిగితే అంతకంటే గొప్ప సంతోషం మరొకటి వుండదు. ఇక గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని అంతా బైటకు తీస్తున్నారు. పదేళ్లుగా కొన్ని శాఖలలో పాతుకుపోయి, బిఆర్‌ఎస్‌కు సహకరిస్తూ, అవినీతికి పాల్పడిన అధికారులను ఏరి వేస్తున్నారు. పైగా పదేళ్లుగా పాతుకుపోయిన వారిని స్థాన చలనం చేస్తే తప్ప వ్యవస్థలు బాగు పడవని గుర్తించారు. ఆయా శాఖలపై దృష్టిపెట్టారు. ఇలా పాలన గాడిలో పెడుతున్నారు. పాలనను పరుగులు పెట్టిస్తున్నారు.

నిఖార్సయిన వార్తల నిజరూపం
వసంతాల అక్షరోద్యమం
20 YEARS ANNIVERSARY
# నేటిధాత్రి ®
TELUGU DAILY

Tuesday 03-7-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 70 Rs 6.00

20 YEARS ANNIVERSARY నేటిధాత్రి
20 ఏళ్ల వసంతం
మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని
20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే
కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్

# Chandrababu Shall Not Follow KCR Path




- Give opportunities to hard workers
- Select those who strive hard since five years
- Power makes all people close to you
- When lost power selfish leaders relinquish the party
- Don't commit mistake by joining such people
- Don't give opportunities to them
- Real leaders always remains with party
- Such leaders stand in support of party in adverse situations
- Opportunistic leaders always try to enter during party in rise
- Self survival is their main attitude
- Some leaders are there who lost everything for the sake of the party
- If gives opportunity they can stand like strong fort for the party
- So give preference to such people
- Don't give opportunities in the name of party requirements

HYDERBAD,NETIDHATHRI:

The lovers of Telugudesam party treat it as the scope of ray for Telugu people. Now again party came into power in Andhra Pradesh. At this juncture party cadre want to make it clear one point to their boss Chandrababu. Their strong wish is that their leader Chandrababu shall not behave like KCR. Because during Telangana movement lakhs of party workers stood in support of the party and cause the movement to continue without stopping. For this purpose day and night they worked hard. Finally what happened? After coming into power in 2014, KCR kept all such dedicated workers aside and gave opportunities to those leaders who have selfish motives. The result for that doing, now KCR is experiencing not only losing the power but also lost his credibility among Telangana people. Those who sacrificed for the party since 14 years are now fell in great depression. When KCR was in power, he used to conceal them for giving opportunities. Now he lost his power and entire party fell in disastrous condition. Those dedicated workers are now scolding KCR for his wrong doings. TDP cadre is now cautioning babu not to behave like KCR. It will not only endanger the party existence but also party cadre will lose their future hopes. This time power didn't come without hard work of party cadre along with Chandrababu. So now it right time for him to give oppor tunities to those leaders who really stood behind the party during adverse time. It is not good to give posts to those leaders who already enjoyed various positions in party and government. At the same time it will become wrong to give positions to those leaders who join the party at this time. Party has reliable leaders who didn't get any position either in the party or government and waiting for their chance. Among them some even lost their properties and faced number of cases filed against them. It is not astonishing that some leaders have highest number of illegal cases against them who still are fighting them in courts.

When party not in power some leaders who reluctant to look at the party now will begin their efforts to join the party with the aim of getting posts. They may be financial stalwarts, who wear white cloths in very neat and try to influence the party top leadership. Chandrababu must be careful enough against such people because there is no use for the party with such so called leaders. They only utilise the party for their selfish benefits but they never become useful to the party. Those who never carried party flag now enter into party to become famous themselves under the shadow of the party. Such people join the party with selfish mottos to increase their properties and to protect those already acquired. They won't have any love towards the party. Now the party is in power. This is only the cause for them to attract towards it. There is no use at all with such selfish leaders for the party. Those who worked for the party strived hard to make party to come into power. When it achieves power, then also they continue their services to the party. Being in party and working for it in genuine manner, it is reasonable for them to express their desire for a position in the party. Those who are doing politics for the sake of party, are given any post in recognition of their services, it will give strength enough for them to keep the party in strong position. So party high command shall recognise those dedicated leaders in the party. It may take some more time. No problem. Even with later recognition of such leaders will become lifeline for the party. It is not good to give positions to those unreliable leaders keeping aside the real party workers. Those who join the party at this favourable time, always tries to exploit the party position for their selfish deeds. If party fell in danger, they will disappear behind the screens leaving the party for its fate. If real leaders are given some positions, it is definite that they will remain as strong fort for the party. In the past ten years KCR kept aside all those who fought for the cause of Telangana and relied on those selfish leaders. Now he has been experiencing the results for what he has done. When party is in power, it is the primary responsibility of top leadership to protect its cadre who form the base for the party. Such cadre will only stand in support with Lokesh in future. TDP has real leaders those stood in strong resisting the force applied against them from the previous government. They never cared the cases filed against them by YSRCP leaders. Recognition of such leaders is utmost important at this juncture.

During the previous government tenure, TDP cadre stood in support of the party and taken up various party activities and responded in positive with the calls given by party high command to run agitations on various occasions. Every time they have spent in suspense without knowing what will happen. Number of such leaders who want to see Chandrababu again as Chief Minister put their all efforts to lift the party to gain the power. Now they really want to Chandrababu to transform the state into 'swrnandhara Pradesh'. In last five years they have faced lot of adversities and moved forward sustaining them. At the time of Covid-19 TDP workers participated in service activities also. They stood in support of people who faced fearful situation during Covid-19. Five years they sustained all types of atrocities. Now the time came for Chandrababu to look after them by giving suitable positions in the party.

నిర్భయమైన వార్తల నిజరూపం
నేటిధాత్రి®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY
బుధవారం 03-07-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 78 రూ॥ 6.00

## కాంగ్రేసేతర ప్రధానిని జీర్ణించుకోలేని రాహుల్

- రాహుల్ ప్రసంగం తీరు దారుణం
- ఆయనలా ఎవరూ ప్రవర్తించరాదు
- ఎన్‌డిఏ ఎంపిలకు ప్రధాని మోడీ ఉద్బోధ



న్యూఢిల్లీ,నేటిధాత్రి: కాంగ్రెస్సేతర నేత వరుసగా

మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్రమోదీ విమర్శించారు.

6 లో






ఎపిసోడ్–1

# నోట్ల కట్టలతో గడ "గడలా" డిన "శాఖ"!

## "సర్కార్" చర్యలు ఎప్పుడు!

- వేలకోట్ల అవినీతి చేసి ఆటలాడుతున్నాడు.!
- శాఖను ప్రక్షాళన చేస్తారనుకుంటే పంపకాలు మాట్లాడుతున్నారా.?
- అతని అవినీతినీ తుడిచేయడానికి "జీవో తీసిన ఘనత ఎవరిది".!
- సేఫ్ జోన్ లోనే ఉన్నాడట. అధికార పార్టీ లోని ముగ్గురు నాయకులు కాపాడుతామని మాటిచ్చారట.!
- అత్యవసర నిధులతో అధికారులకు అతి ఖరీదైన విల్లాలు.!
- నిధులన్నీ అమాంతం మింగేసాడు.!

## త్వరలో మీ "నేటిధాత్రి"లో.!



## అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపు

12 లో



## గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఆగిపోయిన పల్లె ప్రగతి పనులు
- గ్రామపంచాయతీలకు నిధులు నిల్
- వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్న చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు

12 లో

## చంద్రబాబు లేఖను స్వాగతించిన హరీష్ రావు



### ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో

## పెను విషాదం

- సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
- దాదాపు 87మంది మృతి చెందినట్లు గుర్తింపు
- సమీప ఆస్పత్రులకు క్షతగ్రాత్రుల తరలింపు
- ప్రధాని మోడీ, సిఎం యోగి తదితరుల దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు

లక్నో,నేటిధాత్రి: ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో వలువురు

12 లో



## తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ గెలిచి 15 ఏళ్లు అధికారంలో ఉంటది

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తదని, మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిచ్చిపిచ్చి పనులన్నీ

12 లో




6 లో

## ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

- నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం
- సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం
- మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం



6 లో

## ఘనంగా వైఎస్ జయంత్యుత్సవాల నిర్వహణ

- విజయవాడ వేదికగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పట్లు
- తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టిలకు ఆహ్వానం
- నేరుగా కలసి ఆహ్వానం అందించిన పిసిసి చీఫ్ షర్మిల

### ఏబివిపి సర్వీస్ కమిషన్

## కార్యాలయం ముట్టడి

- టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి
- విద్యార్థులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

6 లో

హైదరాబాద్,నేటిధాత్రి: టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోస్టులు పెంచాలని డిమాండ్

## లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

- కోట్లాదిమంది హిందువులకు అవమానం
- దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్



12 లో

## నీట్‌పై ఈరోజైనా చర్చించడి

- విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి
- ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ,నేటిధాత్రి: ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే



సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న

12 లో

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
03-07-2024 బుధవారం

# రైలు కిందపడి తండ్రి, కూతురు ఆత్మహత్య



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీరామ కాలనీలో మంగళ వారం విషాదం చోటు చేసుకుంది. ఏనుగొండ- శ్రీరామ్ కాలనీ వద్ద తండ్రి, కూతురు ఆత్మహత్య చేసుకున్నారు. శివానంద్(50) చందన(20) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్‌విఎస్ ఆస్పత్రిలో కారు డ్రైవర్‌గా శివానంద్, ల్యాబ్ టెక్నిషియన్‌గా చందన ఉద్యోగం చేస్తున్నారు. అయితే తండ్రి, కూతురు ఆత్మహ త్య కు గల కారణం తెలియలేదని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రైల్వే ఎస్ఐ అక్బర్ తెలిపారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన తక్కళ్ళపల్లి

## నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి



**నర్సంపేట, నేటిధాత్రి :** వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్ రావు మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ల బదిలీలలో భాగంగా వరంగల్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన కలెక్టరర్ ను కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులతో కలిసిన ఆయన నర్సం పేట నియోజకవర్గ అభివృద్ధి పనులపై, ప్రభుత్వం అందిస్తున్న నిధుల వినియో గంపై, ప్రజా సంక్షేమం కోసం అధికారు లు చూపవలసిన చొరవపై చర్చిస్తూ, ప్రజలకు అందించాల్సిన విధుల నిర్వహ ణ కోసం కోరినట్లు చెప్పారు. నియోజక వర్గ అభివృద్ధిలో నర్సంపేట నియోజక వర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచనలతో అధికారులకు ప్రతి అడుగులో తోడుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పిలుపులను విజయవంతం చేయుటకు అధికారులకు సహకరిస్తూ కలిసి ముందుకు నడుస్తామని కలెక్టర్ కు తెలిపామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని, ప్రజల సమస్యల దృష్ట్యా వెంటనే స్పందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ను కోరినట్లు రవీందర్ రావు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండెం రతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలను తీర్చాలంటూ ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన బీజేవైఎం



**వర్ధన్నపేట, నేటిధాత్రి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువ మోర్చా శాఖ పిలుపుమేరకు రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలు తీర్చాలంటూ వర్ధన్నపేట బీజేవైఎం మండల అధ్యక్షు లు చెంగల సురేష్ ఆధ్వర్యంలో ఎమ్మా ర్వోకి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపా క ప్రశాంత్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు నియామకాలుఅంటూ తెలం గాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరు ద్యోగులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం. గత %దీ=ూ% ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున %దీజీవీ% గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయిన ప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. కావున మీరైనా ఈ నిరుద్యోగ సమస్యలను జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకెళ్ళమని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేస్తున్నాం అని అన్నారు.. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.. గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి చేసి నూతన తేదీలను ప్రకటించాలి. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న %+.ూ. చీశీ%. 46ను వెంటనే రద్దు చేయాలి. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి అని బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి అందరు హాజరుకావాలి

## ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు

**పరకాల, నేటిధాత్రి :** ఎంపిపి,ఎంపిటిసిల మరియు మండల కో ఆప్షన్ సభ్యులకు 3 జులై రోజున మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని కావున అందరు ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ కోరారు.

# ఎంపీటీసీ లకు ఆత్మీయ వీడ్కోలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్



**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపక రాజేందర్ నేటిధాత్రి పత్రికతో మాట్లాడుతూ బుధవా రం రోజున ఉదయం 9 గంటలకు గణపు రం మండలంలోని ఎంపీటీసీ లందరికీ గణపురం మండల ఎంపీడీవో ఆఫీసులో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహిం చడం జరుగుతుంది. గణపురం మండల సర్వ సభ సమావేశం నిర్వహించడం జరు గుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విచ్చేస్తున్నారు కావున కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# మంజూరైన బీటీ రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలి


- అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మండలంలో మంజూరై సగం పనులు పూర్తిచేసిన రోడ్లను వెంటనే బీటీ రోడ్డు వేసి పూర్తి చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో చొరవ తీసుకొని గ్రామ గ్రామానికి రోడ్డు సౌక ర్యం ఉండాలని ఉద్దేశంతో ప్రత్యేక నిధులను మంజూరు చేయించి టెండర్ల ద్వారా పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు సదర్ కాంట్రాక్టర్లు పనులను పూర్తి చేయడంలో నిమగ్నం అవ్వగా ఎన్నికల కోడ్ రావడంతో పనులు సగంలోనే ఆగిపో యినాయి కొత్తగా ఏర్పడి ప్రభుత్వం 8 నెలలు కావస్తున్న ఇప్పటివరకు మండల ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించడంలో చిత్తశుద్ధి కనపరచకపోవడం వారి పాలన వైఫల్యానికి నిదర్శనమని ప్రజల సమస్యలపై స్పందించాల్సిన ఎమ్మెల్యే దొంతి మాధ వరెడ్డి అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకపోవడం విడ్డూరంగా ఉందని వర్షాకాలం కావడంతో రోడ్లపై ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందిని గుర్తించి మంజూరు చేసిన బీటీ రోడ్లను, సిసి రోడ్లల పనులను సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించి వెంటనే రోడ్లను పూ ర్తి చేసే విధంగా కృషి చేయాలని లేని యెడల ప్రజల పక్షాన పోరాటం చేయడ ంతప్పదని ఆయన డిమాండ్ చేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్



**తొర్రూర్ (డివిజన్), నేటిధాత్రి :** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని 5%ష్ట్ర% వార్డ్ దుబ్బతండ మరియు 6%ష్ట్ర% వార్డ్ అంబేద్కర్ నగర్‌లో పలు సమస్య లు ఉన్నాయని అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ పట్టణ అధ్యక్షు డు సోమ రాజశేఖర్‌కు సమస్యలను తెలియపరిచారు. స్మశాన వాటిక, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, త్రాగునీరు సమస్యలు, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్, అంబేద్కర్ విగ్రహం డెవలప్మెంట్, పింఛన్లు రాని వారికి పింఛన్లు ఇప్పివ్వడం, ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగ తుగదులు, మంచినీటి వసతి విద్యార్థులకు కల్పించాలని కోరారు. అంబేద్కర్ నగర్ కు ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని త్రాగడానికి నీరు లేక మిషన్ భగీరథ నీళ్లు కలుస్తాం కావడం వలన ఎవరు తాగలేకపోతున్నారని అందుకుగాను ఒక మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ మాట్లాడుతూ..... ఇట్టి విషయాలను ఎమ్మెల్యే తో మరియు ఇంచార్జితో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ధరావత్ సోమన్న ధరావత్ దేవేందర్ బుక్య తారా సింగ్ మంగళపల్లి యాకయ్య ఆర్.ఎం.పి, మంగళపల్లి రిటైర్డ్ సిఐ రామస్వామి, మాజీ వార్డు నెంబర్లు మంగళ పెల్లి రమేష్, స్వామి, కృష్ణమూర్తి, మంగళపల్లి ప్రతాప్, వేర్పుల మహేష్, మంగళపల్లి దొడ్డికాడ శ్రీనివాస్, కొత్తల యాకయ్య, బానోత్ ప్రవీణ్ త్యాగరాజు, చంద్రయ్య, వెంకన్న, కుంట కొమ్ము యాకయ్య, సతీష్, గణేష్,యాకయ్య, అశోక్, సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఆత్మీయ సన్మానం



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలో ఎంపీటీసీల కాల పరిమితి ఈనెల 4వ తారీఖున ముగియడంతో మండల పరిషత్ కార్యాలయంలో గౌరవ ఎంపిటిసి సభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా ఎంపిటిసిలకు శాలువాలతో సన్మానించి మేముంటోలు అందజేశారుఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ వైస్ ఎంపీపీమండల ఎంపిటిసిలు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రం అందజేసిన రామడుగు ఎంపీపీ




**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల కేంద్రం మీదుగా రామడుగు మండలం కొక్కరకుంట, వన్నారం, మోతే, గోలిరామయ్యపల్లె, కొరటపల్లి, షానగర్ గ్రామాల మీదుగా గతంలో నడిపిన బస్సులను పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు. బస్సులను పునరుద్ధరణ చేసినట్లైతే పైగ్రామాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఉదయం మోడల్ స్కూల్ కి వెళ్లేందుకు ఇబ్బంది కాకుండా ఉంటుందని వినతిపత్రంలో తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ జవ్వాజి హరీష్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు ఉప్పల్ అంజని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి



**పెద్దపల్లి జిల్లా, నేటిధాత్రి:** ఇసుక ట్రాక్టర్, బైక్ ఢీకొని ఓ మహిళ మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటుచేసు కుంది. పెద్దపల్లి జిల్లా నీట్టూరు గ్రామ శివారు వద్ద మంగళవారం మధ్యాహ్నం ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఓ మహిళ దుర్మరణం చెందింది. ఈ ప్రమాదంలో మృతు రాలి భర్తకు తీవ్రగాయాలు కాగా స్థానికులు అతనిని చికిత్స నిమిత్తం పెద్దప ల్లి జిల్లా దవాఖానకు తరలించినట్లు తెలిసింది. ట్రాక్టర్ అతివేగమే ప్రమాదా నికి కారణం కావచ్చని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్య






**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :** తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో యువకుడు మద్యా నికి బానిసై ఆత్మహత్య చేసుకు న్నాడు వారు తెలిపిన వివరాల ప్రకారం నేరెళ్ల గ్రామానికి చెందిన ఐతం విజయ సత్తయ్య దంపతులకు చిన్న కుమారుడైన ఐతం. అజయ్ అను చిన్న కుమారుడు ఉన్నాడని తరచూ మద్యానికి బానిసై ఊరిలో చుట్టుపక్కల వారితో గొడవ చేస్తూ ఉండేవారని ఇలా కొన్నిసార్లు మద్యం తాగి ఆత్మహత్య చేసుకున్న ప్రయత్నం చేశాడని ఇంట్లో వారు కలగజేసుకొని ఉరివేసుకోకుండా ఆపారాని ఈరోజు 02.07.2024. రోజున సమయం 11 గంటల 30 నిమిషాలకు ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని తమ కూలి పనులు చేసుకుని ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపులు పెట్టి ఉన్నాయని ఎంతసేపు బాదిన తలుపులు తీయకపోవడంతో తన పెద్ద కొడుకు అయినా పెద్ద కుమారుడైన అంజి తో కలిసి తలుపులు తీసుకొని వెళ్లి చూడగా తన చీరకొంగుతో ఫ్యానుకు ఉరివేసుకొని ఉన్నాడని బ్రతికి ఉన్నారని ఆశతో ప్రయత్నం చేయగా తను చనిపోయి ఉన్నాడని వారు తెలిపారాని దీనిపై తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు పై దర్యాప్తు చేస్తున్నామని తంగళ్ళపల్లి ఎస్సై సుధాకర్ తెలిపారు.

# వృద్ధులకు, వికలాంగులకు ఉచిత వ్యాన్ సేవ



**గొల్లపల్లి, నేటిధాత్రి:** పేరుకు కోటీశ్వరులైన.. సహాయం చేసే స్తోమత కలిగిన వారైనా.. కనీసం రూపా యి కూడా సహాయం చేయడానికి చాలామంది జంకుతూ ఉంటారు. అలాంటి వారికి కనువిప్పు కలిగేలా చేస్తున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో బాదినే ని మల్లారెడ్డి సేవా దృక్పథంతో లక్ష్మీ పూర్ మరియు పరిసర ప్రాంత వృద్ధు లకు, వికలాంగులకు మరియు గర్భిణీ స్త్రీల ఆరోగ్య అవసరాల నిమిత్తం హాస్పి టల్ కు వెళ్లడానికి లక్ష్మీపూర్ నుండి జగిత్యాలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందుల లావణ్య జలపతి, కట్ట శివ, మల్లారెడ్డి, రాజిరెడ్డి, ఆశినేని లక్ష్మణ్, బలిజపల్లి శంకరయ్య, తిరుపతి, మందపల్లి లక్ష్మణ్, ఎనగందుల మల్లయ్య, లచ్చన్న, రంగ మల్లేశం, సతీష్, శేఖర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం



**తొర్రూర్ (డివిజన్), నేటిధాత్రి :** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు తొర్రూరు లో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించ డం జరిగింది. ఈసందర్భంగా బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్ మాట్లాడుతూ నీళ్ళు - నిధులు - నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యో గులు మోసానికి గురవుతున్నారనేది జగమెరిగిన సత్యం అని, గత %దీ=ూ% ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చెయ్యి చూపించినట్లుగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంథాలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఈ మోసాలను ఎండగడుతూ తెలంగాణ యువత తరపున, నిరుద్యోగుల తరపున %దీజీవీ% గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉంది. అయిన ప్పటికీ ఈ నియంతృత్వ ప్రభుత్వం కనీస స్పందన లేకుండా కాలం గడిపేస్తుంది. నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది. అని ఆవేదన వ్యక్తం చేశారు.

1. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి. 2. గ్రూప్ - 2, గ్రూప్ - 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి. 3. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను %ూశీర్- జూశీఅవ% చేసి నూతన తేదీలను ప్రకటించాలి. 4. అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33% రిజర్వేషన్ కేటాయించాలి. 5. పోలీసు కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న %+.ూ. చీశీ%. 46ను వెంటనే రద్దు చేయాలి. 6. జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి. పై డిమాండ్ లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉ ద్యమానికి పూనుకోవల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బీజేవైఎం తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ, బీజేవైఎం నాయకులు సి హెచ్. విజయ్ కుమార్,పప్పుశెట్టి సంతోష్, శీలం శ్రీనాథ్, నడిగడ్డ సందీప్,కుమ్మరికుంట్ల శివ,మచ్చ ఉదయ్, నాగేష్ నాయక్,కె.రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ మండలంలో క్షేత్రస్థాయి పర్యటన

- అమ్మ ఆదర్శ పనుల జాప్యం పై అసంతృప్తి.
- అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన, సామాజిక ఆసుపత్రి తనిఖీ, పౌష్టిక ఆహారం సరఫరా పై ఆరా.
- ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండాలి,కలెక్టర్ రాహుల్ శర్మ.



**మహాదేవపూర్ -నేటిధాత్రి:** ప్రభుత్వ అధికారులు సమయం పాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణలో అలసత్యం వహిస్తే సహించేది ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన కొనసాగించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, మెట్పల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల, కాలేశ్వరం కుంట్లం మధ్య ఉన్న రహదారిది పరిశీలించి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సందర్భంగా చేపట్టి కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

మండల కేంద్రానికి చేరుకున్న కలెక్టర్ ముందుగా సామాజిక ఆసుపత్రి నీ సందర్శించారు, ఆసుపత్రిలో వైద్యుల వివరాలు, సిబ్బంది హాజరు పట్టిక తోపాటు ప్రతిరోజు ఇంతమంది వైద్యులు సిబ్బంది హాజరవుతున్నారని ఆరా తీశారు, సామాజిక ఆసుపత్రిలో ప్రతిరోజు ఎంతమంది చికిత్స కొరకు వస్తున్నారని సుప్రీడెంట్ చంద్రశేఖర్ తో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ డయాలసిస్ సెంటర్ గోపి విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు, మౌలిక సౌకర్యాల కల్పనకై ప్రతిపాదనలు సంబంధిత వైద్య అధికారులకు అందించాలని ఆదేశించారు. మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు వైద్యులు అందుబాటులో ఉండాలని, సీజన్ వ్యాధుల పట్ల క్రమత్తంగా ఉండి డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధుల నివారణకు చర్యలతో పాటు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో ఆహ్లాదకరంగా ఉండేలా పండ్ల పూల మొక్కలను నాటాలని సుప్రీడెన్ కు కలెక్టర్ ఆదేశించారు.

మండలంలోని మెట్పల్లి ఎస్సీ కాలనీ మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను పరిశీలించారు. పనుల్లో పురోగతి కనిపించకపోవడంతో జిల్లా కలెక్టర్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పనులను త్వరగాతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ పనుల్లో జాప్యం రావడం జరిగిందని, నిరంతరంగా పనులు కొనసాగించుటకు అధికారులు



పర్యవేక్షించాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో పాటు మండల పరిషత్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో ఉ న్నటువంటి అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా గర్భిణీలకు అందించే పోషక పదార్థాలను బాలమృతం పాకెట్లను ఎక్స్పైర్ డేట్ లను ఘనంగా పరిశీలించారు. అనంతరం బాలింతకు బాల అమృతం పాకెట్ లు అందించారు. అలాగే కాలేశ్వరం నుండి కుంట్లం గ్రామానికి వెళ్లే ఐదు కిలోమీటర్ల ఆర్ అండ్ బి రహదారి చెడిపోవడం అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అలాగే మండల కేంద్రంలోని వీడియో కార్యాలయానికి సందర్శించి బుధవారం రోజున రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటనకు సంబంధించి, అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన మరి ఇతర చేపట్టే కార్యక్రమాల వివరాలను అధికారుల నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, మండల పరిషత్, రెవెన్యూ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జయంత్యుత్సవాల నిర్వహణ

- విజయవాడ వేదికగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పట్లు
- తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టిలకు ఆహ్వానం
- నేరుగా కలసి ఆహ్వానం అందించిన పిసిసి చీఫ్ షర్మిల

**హైదరాబాద్,నేటిధాత్రి:**
దివంతగ వైఎస్ జయంత్యుత్సవాలకు హాజు కావాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలను కలిసి షర్మిల ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈసారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు. రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా ఆయనకు దండం పెట్టుకునే బయలుదేరుతారు. తెలంగాణలో అనేక మంది సీనియర్ నేతలకు వైఎస్ తో కలిసి పని చేశారు. ఈ క్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లాంటి వారు కూడా వైఎస్ విధేయులే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇమేజ్ ను కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వైసీపీలోని వైఎస్ ఆత్యంత ఆత్మీయులకు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లుగా తెలుస్తోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలిగా ప్రజల్లో గుర్తింపు పొందేందుకు షర్మిల ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించడాన్ని టాస్క్ గా తీసుకున్నారు. అదే సమయంలో వైసీపీ నేతలు వైఎస్ జయంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. ఓటమి భారంలో ఉన్నవారు.. వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించే పరిస్థితుల్లో లేరు. అయితే ఇప్పుడు షర్మిల ఘనంగా వైఎస్ జయంతిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నందున తాము పట్టించుకోకపోతే వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ వైపు వెళ్లిపోతారన్న ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. అందుకే తమ పార్టీ నేతల్ని వైఎస్ జయంతి కార్యక్రమానికి వెళ్లకుండా చేయాలని అనుకుంటున్నారు. కానీ కొంత మంది నేతలు మాత్రం.. కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వారు.. వెళ్లే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ , లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇతర పెద్దలతో పాటు .. ఏపి, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల నాయకులు, ప్రముఖులు హాజరు కానున్నారు. ఇప్పటికే తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులను షర్మిల ఆహ్వానించారు. పార్టీలకు.. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి వైఎస్ అభిమానులు హాజరై మహానేత జ్ఞాపకాలను స్మరించుకోవాలని .. వైఎస్సార్ ఎంతో కష్టపడిన పార్టీకి అధ్యక్షురాలిగా ఉండటం .. ఆయన బిడ్డగా తనకు ఎంతో గొప్పవరమని వైఎస్ షర్మిల అన్నారు.

# చంద్రబాబు లేఖను స్వాగతించిన హరీష్ రావు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించడానికి లేఖ రాయడం సంతోషకర పరిణామమని ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్ట్‌ను ఏపీలో కలిపారన్నారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఏడు మండలాలను ఏపీకి అప్పగించారన్నారు. దీనిపై రేవంత్ రెడ్డి చొరవ చూపాలని చంద్రబాబు అన్నారు. ఏడు మండలాలను తిరిగి తెలంగాణకు రప్పించడానికి ప్రయత్నం చేయాలన్నారు. దీన్నే మొదటి ఎజెండాగా పెట్టాలన్నారు. ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతనే మిగిలిన అంశాలపై ముందుకు వెళ్లాలని హరీష్ రావు అన్నారు. చంద్రబాబు అత్యంత శక్తి వంతుడని.. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం ఆయన చేతిలోనే ఉన్నాయని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వం రెండు నెలల పెన్షన్ బకాయి పడిందన్నారు. పక్క రాష్ట్రంలో చంద్రబాబు పెన్షన్ పెంచితే.. మన సీఎం మాత్రం రెండు నెలలు బకాయి పడ్డారన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో ప్రభాకర్ అనే ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారని.. ఆయన ఆత్మహత్య చాలా హృదయ విదారకంగా ఉందన్నారు. రాష్ట్రంలో పరిస్థితికి ప్రభాకర్ ఆత్మహత్య నిదర్శనమన్నారు. ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేస్తే కూడా పోలీసులు పట్టించుకోవడం లేదని హరీష్ రావు అన్నారు. ఎమ్మార్వో, కలెక్టర్, ఎస్ఐ ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఏ ఒక్కరు పట్టించుకున్నా ప్రభాకర్ ప్రాణాలు దక్కేవన్నారు. బాద్యుల పై కేసు పెట్టి అరెస్ట్ చేయాలని.. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హరీష్ రావు అన్నారు.

# ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

- నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్దం
- సమ్మక్కసారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం
- మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం




**ములుగు,నేటిధాత్రి:**
ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే పక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది. యూనేస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేకమార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు ఆ కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కొనసాగుతోన్న దోస్త్ కౌన్సెలింగ్

## ఫేజ్-3 రిజిస్ట్రేషన్స్‌కు జులై 4 వరకు అవకాశం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం దోస్త్ కౌన్సెలింగ్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఫేజ్-3 రిజిస్ట్రేషన్స్‌కు ఉన్నత విద్యామండలి అవకాశం కల్పించింది. జులై 2వ తేదీ నుంచి 4వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్స్ చేసుకోవచ్చని తెలిపింది. ఇక జులై 3 నుంచి 4 సాయంత్రం 5 గంటల వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకునేందుకు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. మొత్తం మూడు దశల్లో అడ్మిషన్ల ప్రక్రియ చేపడుతామని అధికారులు ప్రకటించిన విషయం విదితమే. ఇప్పటికే ఫేజ్-1, 2 దశలు అయిపోయాయి. ఇక మిగిలింది ఈ దశనే. రాష్ట్రవ్యాప్తంగా 1,066 డిగ్రీ కాలేజీలుండగా, వీటిల్లో 4,49,449 సీట్లున్నాయి. వీటిలో 135 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలుండగా, 86 రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలున్నాయి. నిరుడు 3,89,049 సీట్లుంటే




2.05లక్షల సీట్లు నిండాయి. ఈ ఏడాది నాలుగు కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతంలో ప్రవేశపెట్టిన సెక్టార్ స్కిల్ కోర్సులను పలు కాలేజీల్లో విస్తరించారు. ఈ ఏడాది జూలై 8 నుంచి ఫస్టియర్ క్లాసులు ప్రారంభమవుతాయి.

# ఏబివిపి సర్వీస్ కమిషన్ కార్యాలయం ముట్టడి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
టీజీపీఎస్సీ వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ నాయకులు నాంపల్లిలోని టీజీపీఎస్సీ కార్యాలయాన్ని ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. గ్రూప్ 2, 3 పోస్టులు పెంచాలని డిమాండ్ చేశారు. టీచర్ పోస్టుల సంఖ్యను పెంచి మెగా డీఎస్సీ నిర్వహించాన్నారు. గ్రూప్-1 మెయిన్స్‌కి 1:100 పిలువాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల సంఖ్య పెంచే వరకు ఉద్యమిస్తామని ఏబీవీపీ కార్యదర్శి ఝాన్సీ స్పష్టం చేశారు. ఉద్యోగాలు భర్తీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రూప్-2, 3తోపాటు ఉపాధ్యాయ పోస్టులు చాలావరకు ఖాళీగా ఉన్నాయని చెప్పారు.ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద పెద్దఎత్తున పోలీసులు మోహరించారు. రోడ్డుపై బైఠాయించిన విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈక్రమంలో పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఒక్కొక్కరిగా అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. టీఎస్పీఎస్సీ కార్యాలయాన్ని ఏబీవీపీ విద్యార్థులు ముట్టడికి యత్నించడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మంగళవారం టీఎస్పీఎస్సీ కార్యాలయానికి ముట్టడించేందుకు ఏబీవీపీ యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఆందోళనకు వచ్చిన వారిని పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది. అలాగే గ్రూప్ 2 పోస్టులు పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలని విద్యార్థులు పట్టుబడుతున్నారు. తక్షణమే మెగా డీఎస్సీ విడుదల చేయాలంటూ నినాదాలు చేసారు. ఉపాధ్యాయ ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏబీవీపీ ముట్టడి నేపథ్యంలో టీఎస్పీఎస్సీ కార్యాలయానికి పోలీసులు భారీగా చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న వారిని ఖాకీలు అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై ఏబీవీపీ విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో గత తొమ్మిదిరోజులుగా గాంధీ దవాఖానలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్‌నాయక్ దీక్ష విరమించారు.నిరుద్యోగుల డిమాండ్ల కోసం గత తొమ్మిది రోజులుగా దీక్ష చేస్తున్నానని మోతీలాల్ నాయక్ చెప్పారు. కేసీఆర్ 9 రోజులు దీక్ష చేస్తే రాష్ట్రం వచ్చింది కానీ.. తాను దీక్ష చేస్తే ఒక్క ఉద్యోగం కూడా పెరుగలేదన్నారు. ఇతవరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇన్నిరోజులు అన్నపానియాలు లేకుండా ఆమరణ దీక్ష చేశా. తన ఆరోగ్యం సరిగ్గా లేదని, క్రియాటిన్ లెవల్స్ పెరిగి కిడ్నీ, లివర్లు పాడయ్యే పరిస్థితికి వచ్చింది. తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్లు, కరెంటు వచ్చినయ్. 25 నుంచి 35 ఏండ్ల వయస్సు యువత ఉద్యోగాల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. కొత్త ప్రభుత్వం రాగానే తమ డిమాండ్లు పరిష్కరిస్తామని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగులు మాత్రం పడలే. ఈ ప్రభుత్వానికి రాజకీయాలపై ఉన్న దృష్టి విద్యార్థులు, నిరుద్యోగులపై లేదు. ఉస్మానియా యూనివర్సిటీలో దీక్ష చేస్తానంటే సర్కారు ఒప్పుకోలేదు. మనుషులు చచ్చిపోయినా పట్టించుకోకపోవడం ప్రజాపాలనా?. నా ఫోన్ లాక్కుని ఎవరితోనూ మాట్లాడనీయడం లేదు. డీఎస్సీ రద్దు చేసి.. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వేయాలి. రేపటి నుంచి మా సత్తా ఏంటో చూపిస్తాం. 50 వేల ఉద్యోగాలు ఇచ్చే వరకు ఉద్యమాన్ని తీవ్రం చేస్తాం. ప్రభుత్వం జీవోలను విడుదల చేసే వరకు ఉద్యమిస్తామని చెప్పారు.

# ఇకపై ఆన్‌లైన్‌లో సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు..



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తులను ఇకపై ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఈ సీఎం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సెంటర్ ఫర్‌గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్‌సైన్‌ని రూపొందించారు. సచివాలయంలో సీఎం రేవంత్ వెబ్‌సైట్‌ని మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఇకపై సీఎం సహాయ నిధి దరఖాస్తులను వెబ్‌సైట్‌లోనే పూరించాల్సి ఉంటుంది. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫారు లేఖను జతచేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.
అప్లికేషన్‌లో సంబంధింత దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ నంబర్ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన ఒక కోడ్‌ని ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆసుపత్రులకు పంపి నిర్ధారించుకుంటారు. వివరాలు అన్ని సరిగా ఉంటే అప్లికేషన్‌ను ఆమోదించి చెక్ సిద్ధం చేస్తారు. చెక్‌పై తప్పనిసరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ప్రింట్ చేస్తారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్‌లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు. ఈ నెల 15 తర్వాత సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తారు. సీఎంఆర్ఎఫ్ కోసం cmrf.telangana .gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది.

# తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లలో ముఖ్యమైన కంటెంట్ అదృశ్యం.. మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లతో పాటు పలు సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో ముఖ్యమైన సమాచారం అదృశ్యం కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తక్షణమే జోక్యం చేసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.
2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌లోని ముఖ్యమైన సమాచారాన్ని కనిపించకుండా చేశారు. కొన్ని ముఖ్యమైన వెబ్‌సైట్లను పూర్తిగా తొలగించారు. ప్రభుత్వ ఏర్పాటు ప్రారంభంలో మెయింటెనెన్స్ ఇష్యూ పేరిట ఆ ప్రముఖ సైట్లను ప్రజలకు దూరంగా ఉంచారు. కానీ ఇది ఇప్పుడు ఉద్దేశపూర్వకంగానే చేసినట్లు అనిపిస్తుంది. ఈ వెబ్‌సైట్ల నుంచి ముఖ్యమైన సమాచారం అదృశ్యం కావడం, కొన్ని వెబ్‌సైట్లు మాయం



కావడం వెనుకాల పాలకుల హస్తం ఉండొచ్చు. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ సీఎంగా పరిపాలన కొనసాగించారు. కేసీఆర్ పరిపాలనకు సంబంధించిన వేల ఫొటోలు, వీడియోలు, ముఖ్యమైన సమాచారాన్ని వెబ్‌సైట్లతో పాటు సోషల్ మీడియా ఖాతాల్లో నుంచి తొలగించేశారు అని కేటీఆర్ తెలిపారు.
ముఖ్యమైన కంటెంట్‌ను ఆర్కైవ్స్‌లో భద్రపరచాలి. కానీ ఇలా తొలగించడం సరికాదు. ఈ విలువైన ప్రజా ఆస్తులను ధ్వంసం చేయడాన్ని భావి తరాలు క్షమించవు. కాబట్టి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తక్షణమే స్పందించి, ఈ విలువైన సమాచారాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలి. ఏయే వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు తొలగించారు అనే వివరాలను త్వరలోనే మీకు పంపిస్తాను. ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నానని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# కాంగ్రెసేతర ప్రధానిని జీర్ణించుకోలేని రాహుల్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కాంగ్రెస్సేతర నేత వరుసగా మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్రమోదీ విమర్శించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి రాహుల్ గాంధీ సభలో అవమానకర ప్రసంగం చేశారని దుయ్యబట్టారు. ఆయనలా ఎవరూ ప్రవర్తించొద్దని.. ఎన్డీయే ఎంపీలంతా పార్లమెంటరీ విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ప్రధాని సూచించారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా అధికార పక్ష ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు నిబంధనల విషయంలో సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సమావేశంలో మోదీ ప్రసంగం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. సోమవారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత ప్రవర్తించిన తీరు అమర్యాదకరం. స్పీకర్ స్థానాన్ని ఆయన అవమానించారు. ఆయనలా ఎన్డీయే సభ్యులెవరూ ప్రవర్తించొద్దు. కొన్ని దశాబ్దాల పాటు ప్రధాని కుర్చీని ఓ కుటుంబం తన గుప్పిట్లో ఉంచుకుంది. కానీ మా ప్రభుత్వం దేశ నేతలందరికీ సమాన గౌరవం ఇస్తుంది. పార్టీలకు అతీతంగా దేశంలోని ప్రతీ ఎంపీ తమ కుటుంబసభ్యులతో కలిసి ప్రధానమంత్రి సంగ్రహాలయ్ (గతంలోని నెహ్రూ మ్యూజియం)ను సందర్శించాలి. అందులో మాజీ ప్రధాని నెహ్రూ నుంచి మోదీ వరకు ప్రధానుల ప్రయాణాన్ని అందంగా ప్రదర్శించారు. వారి జీవిత విశేషాలను మనమంతా తెలుసుకోవాలని ప్రధాని ఎంపీల (ఔఆం ఓఖబ)కు సూచించినట్లు రిజిజు తెలిపారు. ఎంపీలు తాము మాట్లాడాలనుకున్న అంశంపై ముందుగానే అధ్యయనం చేయాలని మోదీ తెలిపారు. మీడియా ముందు అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండాలని, దేశ సేవకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచనలు చేశారు.

# ఇది నడిచే ప్రభుత్వం కాదు..పడిపోయే ప్రభుత్వం

- 400 సీట్లు అన్నారు.. ఫెయిల్ అయ్యారు
- న్యాయంగా అయితే మేమే విజయం సాధించాం
- ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ్ యాదవ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ పేపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు' అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు. ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అయోధ్యలో అసత్యంపై సత్యం గెలిచిందన్నారులోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిదే నైతిక విజయమన్నారు. బీజేపీ నాలుగు వందల సీట్లు ఫెయిల్ అయ్యాయి. ఎన్డీఏ నడిచే సర్కార్ కాదు పడిపోయే సర్కార్ అని విమర్శించారు.గంగానదిని శుభ్రం చేయనందుకే యూపీ ప్రజలు తగిన బుద్ధి బీజేపీకి చెప్పారన్నారు. యూపీలోని నగరాలన్నీ వర్షాలకు చెరువులయ్యాయని చెప్పారు. రామమందిరంపై రాజకీయాలు చేసి బీజేపీ ఓడిపోయిందని తెలిపారు. దేశంలో పంటలకు మద్దతు ధర దక్కడం లేదని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఉద్యోగాలు ఇవ్వదల్చుకోలేదని అందుకే పేపర్ లీకులు చేస్తూ కాలం గడుపుతున్నారని చెప్పారు. యూపీలోని 80 సీట్ల ఈవీఎంలపై తనకు నమ్మకం లేదని అఖిలేష్ యాదవ్ అన్నారు.

# గతమంతా కుంభకోణాలు..అవినీతిమయం

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోదీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిధ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. 'ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే మోదీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపూర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపూర్.. మణిపూర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోదీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్దాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం అని ప్రధాని తెలిపారు. 2014కు ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులు చేసేవారు. మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాం. సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్న వారు.. జమ్మూకశ్మీర్‌లో దాన్ని అమలు చేయలేక.. అంబేద్కర్‌ను అవమానించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయి. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని మోదీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మా కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఒడిశాలో జగన్నాథుడి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అనేక రాష్ట్రాలు భాజపా పాలనను కోరుకుంటున్నాయని మోదీ తెలిపారు. ఇకపోతే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ సోమవారం లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన ఆ వ్యాఖ్యలు దేశ ప్రజలు చాలా ఏళ్ల వరకూ మర్చిపోరని.. హిందువులది హింసాత్మక వైఖరి అని రాహుల్ మాట్లాడడం ద్వారా ఆయన సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలపై దేశ ప్రజలు కూడా ఆలోచన చేయాలని మోదీ పిలుపు ఇచ్చారు. హిందువులు ఎంత సంయమనస్కులో ప్రపంచానికి తెలుసన్నారు. ఆనాడు చికాగో సదస్సులో స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సభలో చిన్నపిల్లల చేష్టలు చూస్తున్నాం. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు చాలాసార్లు బయటపడ్డాయి. ఆయన కన్నుకొడతారు.. ఆలింగనం చేసుకుంటారు. సానుభూతి పొందేందుకు ఆడిన పిల్లాడి డ్రామాలు అందరూ చూశారు. రాహుల్ చెప్పేవి అన్నీ అబద్దాలు అని తేలిపోయాయి. సభా మర్యాదలను కూడా తగ్గించేలా వారు వ్యవహరించడం చూస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా నిన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయేమో అని అందరూ చూసుకున్నారు. ఆ పార్టీ చెప్పే అబద్దాలు కాంగ్రెస్ కు మరింత నష్టం కలిగిస్తాయని అన్నారు. దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి వల్లే అంబేద్కర్, నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు. హిందువులది హింసాత్మక వైఖరి అంటారా? ఇదేనా మీ సంస్కారం. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎన్నో ఏళ్ల వరకు మర్చిపోరు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంస్కారం ఇదేనా? ఆయన మాటలు క్షమించరానివి. హిందువులపై నిందలు వేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని సహించేది లేదు. హిందువులు అప్రమత్తంగా ఉండాలి. ఈశ్వరుడి రూపం దర్శనం కోసం.. సభలో ప్రదర్శన కోసం కాదు. ఇండి కూటమి నేతలు హిందూ ఉగ్రవాదం అంటూ ప్రచారం చేస్తున్నారు' అని మోదీ మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాల గురించి మోదీ వివరించారు. పదేళ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందని మోదీ అన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అవినీతి ఏ మాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం ప్రజల ఆశీర్వాదం కోరామని, దేశ ప్రజలు మాపై భరోసా ఉంచారన్నారు. రోణ రంగాన్ని ఆధునీకరిస్తున్నామని అన్నారు. అలాగే అన్నిరంగాల్లో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది.




## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ 11 మంది నక్సల్స్ మృతి



**ఛత్తీస్‌గఢ్, నేటిధాత్రి:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతాబలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ విషయాన్ని నారాయణపూర్ ఐజీ సంజయ్ రాజ్ చెప్పారు. ఐజీ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం అంబూజ్‌మడ్‌లోని కోహ్‌కామెటా పోలీస్‌స్టేషన్ పరిధిలో భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా అవతలివైపు నుంచి కాల్పులు మొదలవడంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

# పుణెలో జీకా వైరస్ కలకలం




**పుణె, నేటిధాత్రి:**
మహారాష్ట్రలోని పుణెలో జీకా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. వైరస్ విజృంభిస్తుండటంతో ఇప్పటివరకు ఆరు కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ బారినపడినవారిలో ఇద్దరు గర్భవతులు కూడా ఉన్నారు. దీంతో రాష్ట్ర ఆరోగ్యవిభాగం అప్రమత్తమయ్యింది. వైరస్ వ్యాప్తి నివారణకు పుణె మున్సిపల్ అధికారులు చర్యలు ప్రారంభించారు. జికా వైరస్ వ్యాప్తికి కారణమైన దోమలను తరిమికొట్టేందుకు నగరంలో విస్తృతంగా ఫాగింగ్ చేస్తున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం అరంద్వానేలో మొదటి కేసు నమోదయింది. 46 ఏండ్ల డాక్టర్ తొలుత జికా వైరస్ బారిపడ్డారు. అనంతరం అతని కుమార్తె (15)కు వైరస్ సోకినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. వీరిద్దిరితోపాటు ముంద్వాకు చెందిన ఇద్దరి రిపోర్టులు పాజిటివ్‌గా వచ్చాయి. ఈ నాలుగురితోపాటు అరంద్వానేకు చెందిన ఇద్దరు గర్భిణులకు జికా వైరస్ సోకినట్లు వైద్యులు గుర్తించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. జికా వైరస్ సోకిన ఆడ ఎడిస్ దోమ కుట్టడం వల్ల వ్యాధి సంక్రమిస్తుంది. ఈ వైరస్‌ను తొలిసారి 1947లో ఉగాండా అడవుల్లోని ఓ కోతిలో గుర్తించారు. ఆ తర్వాత ఆఫ్రికన్ దేశాలతోసహా భారత్, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, వియత్నాం లాంటి ఆసియా దేశాలకూ ఈ వ్యాధి వ్యాప్తి చెందింది. ఈ వైరస్ సోకినవారిలో జ్వరం, చర్మంపై దద్దుర్లు, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, జీర్ణకోశ సంబంధ సమస్యలు, గొంతు నొప్పి, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

## స్పానిష్ విమానంలో భారీ కుదుపులు



**డేస్క్, నేటిధాత్రి:**
ఎయిర్ యూరోపా కు చెందిన ఓ విమానంలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. స్పెయిన్ నుంచి ఉరుగ్వేకి వెళ్తున్న విమానం మార్గం మధ్యలో భారీ కుదుపులకు లోనైంది. ఈ ఘటనలో సుమారు 30 మంది గాయపడ్డారు. దీంతో విమానాన్ని బ్రెజిల్ లో అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. ది న్యూయార్క్ పోస్ట్ నివేదిక ప్రకారం.. ఎయిర్ యూరోపా బోయింగ్ 787-9 డ్రీమ్‌లైనర్ విమానం 325 మంది ప్రయాణికులతో సోమవారం స్పెయిన్ లోని మాడ్రిడ్ నుంచి ఉరుగ్వే రాజధాని మాంటెవీడియో కు బయల్దేరింది. అయితే మార్గం మధ్యలో విమానంలో అల్లకల్లోలం నెలకొంది. తీవ్రమైన కుదుపులకు లోనవడంతో ప్రయాణికులు వారి సీట్ల నుంచి కిందపడిపోయారు. ఓ ప్రయాణికుడు ఏకంగా ఓవర్ హెడ్ కంపార్ట్‌మెంట్‌లో ఇరుక్కుపోయాడు. ఈ ఘటనలో సుమారు 30 మంది గాయపడ్డారు. ఈ ఘటనతో విమానాన్ని ఈశాన్య బ్రెజిల్‌లోని నాటల్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేసినట్లు ఎయిర్‌లైన్స్ తెలిపినట్లు ది న్యూయార్క్ పోర్ట్ వెల్లడించింది. అక్కడ విమానం ఎలాంటి సమస్య లేకుండా సురక్షితంగా ల్యాండ్ అయినట్లు పేర్కొంది. మరోవైపు ఈ ఘటనలో గాయపడిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు న్యూయార్క్ పోస్ట్ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఇటీవలే లండన్ నుంచి సింగపూర్ వెళ్తున్న విమానం, దోహా నుంచి డబ్లిన్‌కు వెళ్తున్న ఖతార్ విమానంలోనూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ రెండు ఘటనల్లోనూ పలువురు గాయపడ్డారు.

## జాబ్ మార్కెట్‌ను శాసించే ఏఐ స్కిల్స్




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
ఈ ఏడాది జాబ్ మార్కెట్‌ను శాసించే కృత్రిమ మేథ (ఏఐ) నైపుణ్యాలపై అమెరికాకు చెందిన ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్ 'ఇండీడ్' తాజాగా సర్వే నిర్వహించింది. ఏఐ జాబ్స్‌కు అవసరమయ్యే టాప్-15 ఏఐ నైపుణ్యాల్ని నివేదిక వెల్లడించింది. 42శాతం కంపెనీలు మెషిన్ లెర్నింగ్, 40 శాతం యాజమాన్యాలు పైథాన్ స్కిల్స్‌ను అభ్యర్థుల్లో ఉండాలని కోరాయి. ఏఐ (36), కమ్యూనికేషన్ స్కిల్స్ (23), నేచురల్ ల్యాంగ్వేజ్ ప్రాసెసింగ్(20), టెన్సార్ ఫ్లో (19), డాటా సైన్స్(17), ఏడబ్ల్యూఎస్(14), డీప్ లెర్నింగ్(14), జావా(11), అజ్యూర్(11), ఇమేజ్ ప్రాసెసింగ్(10), ఎస్‌క్యూఎల్(10), పైటార్చ్(9), అజైల్(8) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఏఐ వల్ల రాబోయే కాలంలో మరిన్ని ఉద్యోగాలు కొత్తగా వస్తాయని 85శాతం కంపెనీలు అంచనా వేస్తున్నాయని నివేదిక పేర్కొన్నది. 'ఏఐ నైపుణ్యాల్ని పెంచుకోవటంపై భారత్ మరింత దృష్టి సారించాలి. ఉద్యోగులు ఏఐ స్కిల్స్ పొందటంలో కంపెనీలు వారికి సహకారం అందించాలి' అని ఇండీడ్ ఇండియా సేల్స్ హెడ్ శశికుమార్ అన్నారు. భారత్‌లో ఏఐ మార్కెట్ 2027 నాటికి 17 బిలియన్ డాలర్లకు (రూ. 1.4 లక్షల కోట్లు) చేరుకుంటుందని నాస్కామ్, బీసీజీ అంచనావేస్తున్నాయి. ఏటా 25 నుంచి 35శాతం వృద్ధి ఈ రంగంలో ఉంటుందని చెబుతున్నాయి. ఈ అంచనాలు నిజమవ్వాలంటే, భారతీయ కంపెనీలు ఏఐ స్కిల్స్‌ను గుర్తించాల్సి వుంది. దానికి అనుగుణంగా నియామకాలు చేపట్టాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

## భారతీయులకు యూఎస్ స్పేస్ ఏజెన్సీ ఆఫర్




**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కేవలం రూ.200 చెల్లించి (2.5 డాలర్లు) పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవటం ద్వారా అంతరిక్షంలో అడుగుపెట్టే అవకాశాన్ని పొందొచ్చు. రాకేశ్‌శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారతీయుడిగా చరిత్ర సృష్టించవచ్చు. ఇది నిజం! అమెరికాకు చెందిన 'అంతరిక్ష అన్వేషణ, పరిశోధన ఏజెన్సీ' (సెరా) భారతీయులకు అద్భుతమైన ఆఫర్ ప్రకటించింది. వివిధ దేశాలకు చెందిన ఆరుగురు పౌరులను వ్యోమగాములుగా తీర్చిదిద్ది%ఔ% అంతరిక్షంలో పంపేందుకు సెరా మానవ సహిత 'స్పేస్ ఫ్లైట్ ప్రోగ్రాం'ను చేపట్టింది. 'బ్లూ ఆరిజన్' కంపెనీ (అమెరికా బిలియనీర్ జెఫ్ బెజోస్‌కు చెందినది) తయారుచేసిన 'న్యూ షెపర్డ్ రాకెట్' ద్వారా వ్యోమగాముల్ని అంతరిక్షంలోకి పంపనున్నది. ఇందుకు సంబంధించి వ్యోమగాముల ఎంపిక మొదలైందని, భారత పౌరసత్వం ఉన్న పౌరులెవ్వరైనా దరఖాస్తు చేసుకోవచ్చునని 'సెరా' తెలిపింది. ఆగస్టులో రిజిస్ట్రేషన్ ఉంటుందని, రూ.200 చెల్లిస్తే సరిపోతుందని ప్రకటించింది. అనంతరం పబ్లిక్ వోటింగ్, మూడు దశల్లో 'ఎలిమినేషన్'తో భారత్ ప్రతినిధిగా ఒకరిని వ్యోమగామిగా ఎంపిక చేస్తారు. రాకెట్ ద్వారా వ్యోమగాముల్ని భూమి నుంచి 100 కిలోమీటర్ల ఎత్తులో ఉండే అంతరిక్షంలోకి తీసుకెళ్తారు. అక్కడ వారు 11 నిమిషాలపాటు గడిపేందుకు అవకాశముంటుంది.

## పాఠశాల బస్సును ఢీ కొట్టిన లారీ

- 15 మంది విద్యార్థులకు గాయాలు
  లారీ క్లీనర్ మృతి




**డేస్క్, నేటిధాత్రి:**
అమరావతి నెల్లూరు జిల్లా కావలి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంతో 15 మంది పాఠశాల విద్యార్థులు గాయపడగా లారీ క్లీనర్ మృతి చెందాడు. టోల్‌ప్లాజా వద్ద స్కూల్ బస్సును వెనుక నుంచి వచ్చి ఢీ కొట్టింది. దీంతో బస్సు బోల్తాపడి 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటనలో లారీ క్లీనర్ మృతి చెందాడు.
గాయపడ్డ విద్యార్థులకు హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిపి 36 మంది వరకు ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాపరెడ్డికి చెందిన పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా డివైడర్ ఏర్పాటు చేయడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి : మంత్రి లోకేష్

కావలి సమీపంలో పాఠశాల బస్సును లారీ ఢీకొన్న ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసిందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్(%వీఅఅఅరవతీ ఛ్తీఖ్తీ రాశీనవంష్త్ర%) పేర్కొన్నారు. గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. స్కూలు యాజమాన్యాలు బస్సులన్నింటినీ కండీషన్‌లో ఉంచుకోవాలని సూచించారు.

## నీట్ యూజీ రీటెస్ట్ ఫలితాలు వెల్లడి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
నీట్ యూజీ-2024 రీటెస్ట్ ఫలితాలు విడుదలయ్యాయి. వీటితోపాటు సవరించిన ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ సోమవారం ప్రకటించింది. వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ ఏడాది మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో నీట్ యూజీ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. 6 కేంద్రాల్లో ఈ పరీక్ష ఆలస్యంగా జరగడం వల్ల సమయాన్ని కోల్పోయిన 1,563 మంది అభ్యర్థులకు పరిహారంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. దీంతో మునుపెన్నడూ లేనివిధంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడం వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆ 1,563 మంది అభ్యర్థుల గ్రేస్ మార్కులను రద్దుచేసి, గత నెల 23న మళ్లీ పరీక్ష నిర్వహించారు. కానీ, వారిలో 813 మంది మాత్రమే రెండోసారి పరీక్షకు హాజరయ్యారు. మిగిలిన 750 మంది అభ్యర్థులు గ్రేస్ మార్కులు లేకుండా మొదట వచ్చిన మార్కులనే కోరుకున్నట్టు ఎన్‌టీఏ అధికారులు తెలిపారు. కాగా, గ్రేస్ మార్కుల కారణంగా ఆరుగురు అభ్యర్థులు 720/720 మార్కులు సాధించి టాప్ ర్యాంకులో నిలవగా, గ్రేస్ మార్కుల తొలగింపు తర్వాత వారిలో ఐదుగురు రీటెస్ట్‌కు హాజరయ్యారు. కానీ తాజా ఫలితాల్లో వారికి ఫుల్ మార్కులు సాధించలేదు. దీంతో టాప్ ర్యాంకర్ల సంఖ్య 67 నుంచి 61కి తగ్గింది.

## సంపన్నుల జాబితాలో బిల్ గేట్స్‌ను దాటేసిన మైక్రోసాఫ్ట్ మాజీ ఉద్యోగి

**న్యూయార్క్, నేటిధాత్రి:**
మైక్రోసాఫ్ట్ ఉద్యోగి స్టీవ్ బాల్మర్ ప్రపంచ సంపన్నుల జాబితాలో ఆ సంస్థ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను దాటేశాడు. మైక్రోసాఫ్ట్‌లో మాజీ సీఈవోగా చేసిన బాల్మర్ ఇప్పుడు ప్రపంచంలో ఆరవ సంపన్నుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. తాజాగా మైక్రోసాఫ్ట్ షేర్లు కొత్త రికార్డులు సృష్టించాయి. ఆ షేర్ల విలువ సుమారు 21 శాతం పెరిగింది. ఓపెన్‌ఏఐ సంస్థతో ఇటీవల మైక్రోసాఫ్ట్ ఒప్పందం పెట్టుకున్న విషయం తెలిసిందే. దీంతో ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టాక్ మార్కెట్లో దూసుకెళ్తోంది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. మైక్రోసాఫ్ట్ షేర్లలో బాల్మర్‌కు 90 శాతం వాటా ఉన్నది. మరో వైపు బిల్ గేట్స్ మాత్రం తన సంపదలో కొంత మొత్తాన్ని కాస్‌కేడ్ సంస్థలో ఇన్వెస్ట్ చేశారు. రిపబ్లిక్ సర్వీసెస్ కంపెనీలోనూ అతని కొంత వాటా ఉన్నది. అయితే ఇటీవల దానాలతోనూ బిల్ గేట్స్ తన సంపదను తగ్గించుకున్నారు. వ్యక్తిగత సంపద నుంచి బిల్ గేట్స్.. తన ఫౌండేషన్ కోసం విరాళం ఇచ్చేశారు. సుమారు 60 బిలియన్ల డాలర్ల వ్యక్తిగత సంపదను ఆయన దానం చేశారు. మిత్రుడు పౌల్ అలెన్‌తో కలిసి 1975లో మైక్రోసాఫ్ట్ సంస్థను బిల్ గేట్స్ స్థాపించారు. 2000 సంవత్సరంలో బాల్మర్‌ను ఆ కంపెనీకి సీఈవోగా నియమించారు. 2014లో స్టీవ్ బాల్మర్ రిటైర్ అయ్యారు. ఆ కంపెనీలో అతనికి అత్యధిక సంఖ్యలో షేర్లు ఉన్నాయి.



# ఆస్ట్రేలియా చదువులు మరింత భారం

- విదేశీ విద్యార్థుల వీసా ఫీజు డబుల్
- పలు వీసాల నిబంధనలూ కఠినతరం
- భారత విద్యార్థులపై తీవ్ర ప్రభావం




**సిడ్నీ, నేటిధాత్రి:**
విదేశీ విద్యార్థులపై ఆస్ట్రేలియా ప్రభుత్వం భారీ భారం మోపింది. విదేశీ విద్యార్థుల వీసా ఫీజును దాదాపు రెట్టింపు చేసింది. ఇంతకుముందు వీసా ఫీజు 710 ఆస్ట్రేలియా డాలర్లు ఉండగా, దాన్ని 1,600 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచింది. అంతేకాదు.. విజిటర్ వీసా, తాత్కాలిక గ్రాడ్యుయేట్ వీసాతో ఆ దేశంలో ఉన్నవారు విద్యార్థి వీసా కోసం దరఖాస్తు చేయకుండా నిషేధం విధించింది. 'రికార్డు స్థాయిలో నమోదవుతున్న విదేశీ విద్యార్థుల రాకను నియంత్రించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇక్కడ విదేశీ విద్యార్థులకు వసతి దొరకడం కష్టంగా మారింది. మా అంతర్జాతీయ విద్యావ్యవస్థ సమగ్రతను పరిరక్షించేందుకు ఈ మార్పులు తీసుకొచ్చాం. స్వేచ్ఛగా, ఆస్ట్రేలియాకు మెరుగైన సేవలందించేలా ఉండేలా మైగ్రేషన్ సిస్టమ్ క్రియేట్ చేస్తాం' అని ఆ దేశ హెూంమంత్రి క్లేర్ ఓ నీల్ తెలిపారు. అమెరికా, కెనడా వీసా ఫీజును పెంచటంతో విద్యార్థులు ప్రత్యామ్నాయంగా ఆస్ట్రేలియాను ఎంచుకుంటున్నారు. 2022-23లో 1.50 లక్షల మందికి పైగా విదేశీ విద్యార్థులు విద్యాభ్యాసం కోసం ఆస్ట్రేలియాకు వచ్చారు. దీంతో ముందుగా ఇంగ్లిష్ భాషపై కఠిన నిబంధనలు అమలుచేయగా, పొదుపును 24,505 ఆస్ట్రేలియా డాలర్ల నుంచి 29,710 ఆస్ట్రేలియా డాలర్లకు పెంచింది. ఇప్పుడు వీసా ఫీజును డబుల్ చేసింది. వీసా నిబంధనలపై ఆస్ట్రేలియా యూనివర్సిటీస్ సీఈవో లూక్ షీయ్ ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది మా ఆర్థిక వ్యవస్థకు, మా యూనివర్సిటీలకు మంచిది కాదు. మా ఆర్థిక వ్యవస్థ, మా యూనివర్సిటీలు పూర్తిగా విదేశీ విద్యార్థుల ఫీజుపైనే ఆధార పడి ఉన్నాయి' అని తెలిపారు.




# భారత్‌కు దక్కని ఆతిథ్యం

న్యూఢిల్లీ: చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ ఆతిథ్యం విషయంలో భారత్‌కు ఆశాభంగమైంది. ప్రతిష్ఠాత్మక టోర్నీ నిర్వహణ కోసం ఢిల్లీ, చెన్నై పోటీపడగా చివరికి సింగపూర్‌కు ఆ అవకాశం దక్కింది. ఈ విషయాన్ని అంతర్జాతీయ చెస్ సమాఖ్య(ఫిడే) సోమవారం ప్రకటనలో పేర్కొంది. మెగాటోర్నీకి ఆతిథ్యమిచ్చేందుకు అటు తమిళనాడు ప్రభుత్వం, ఢిల్లీ ప్రయత్నించినప్పటికీ నిరాశే



ఎదురైంది.

నవంబర్ 20 నుంచి డిసెంబర్ 15 మధ్యలో జరిగే చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్..చైనాకు చెందిన డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్‌తో ముఖాముఖి తలపడనున్నాడు. టోర్నీ చరిత్రలో పోటీపడబోతున్న పిన్న వయసు జీఎంగా గుకేశ్ కొత్త రికార్డు నెలకొల్పబోతున్నాడు. భారత్‌కు ఆతిథ్యం దక్కకపోవడంపై ఏఐసీఎఫ్ కార్యదర్శి దేవ్ ఏ పటేల్ నిరాశ వ్యక్తం చేశారు.

# బీసీసీఐ టీవీతో రోహిత్ శర్మ

బ్రిడ్జ్‌టౌన్, రోహిత్ శర్మ అంతులేని ఆనందంలో తేలిపోయాడు. టీ20 వరల్డ్‌కప్ గెలిచిన ఆ క్షణాలను ఇంకా ఎంజాయ్ చేస్తున్నాడతను. టోర్నీ ముగిసిన తర్వాత జరిగిన ఫోటో షూట్‌లో రోహిత్ పాల్గొన్నాడు. బ్రిడ్జ్‌టౌన్‌లోని తీరానికి ఫోటో షూట్ కోసం వచ్చిన అతను.. వరల్డ్‌కప్‌ను తన చేతుల్లో చంటి పిల్లోడిని పట్టుకుని వచ్చినట్లు వచ్చాడు. ఈ క్షణాలను నమ్మలేకపోతున్నట్లు రోహిత్ తెలిపాడు. ఇదో కలలా ఉందన్నాడు. ఇది జరగలేదన్నట్లు కూడా అనిపిస్తోందన్నాడు. బీసీసీఐ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో కెప్టెన్ రోహిత్ శర్మ తన అభిప్రాయాలను వ్యక్తం చేశాడు. ఆ వీడియోను బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది. 11 ఏళ్ల తర్వాత ఐసీసీ టైటిల్‌ను ఇండియా నెగ్గిన తీరు పట్ల రోహిత్ సంతోషం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఈ సందర్భాన్ని, ఈ నిమిషాన్ని, ఈ క్షణాలను ఎంజాయ్ చేస్తున్నటు చెప్పాడు. ఒక జట్టుగా చాలా కఠోరంగా శ్రమించామని, దాని వల్లే ట్రోఫీని గెలుచుకోగలిగినట్లు తెలిపాడు. చాలా తీవ్రంగా శ్రమించిన తర్వాత, మనం కోరుకున్నది దక్కితే, అప్పుడు ఆ ఫీలింగ్ బాగుంటుందని రోహిత్ పేర్కొన్నాడు. టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో గెలిచిన తర్వాత కెన్సింగ్టన్ ఓవల్ పిచ్ మీద ఉన్న మట్టిని తన నోట్లు పెట్టుకున్నాడు రోహిత్. దాని గురించి చెబుతూ .. ముందుగా ఏమీ అనుకోలేదని, అప్పటికప్పుడు అలా చేశానని, ఆ ఫీలింగ్‌ను ఎంజాయ్ చేసినట్లు పేర్కొన్నాడు. జీవితంలో ఉత్తమ క్షణాలను పంచిన ఆ పిచ్‌ను కావాలనుకున్నానని, ఆ గ్రౌండ్ తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుందని, అందుకే పిచ్‌లోని కొంత మట్టి ముక్కను తీసుకున్నట్లు రోహిత్ తెలిపాడు.






# తొలి రౌండ్‌లోనే నిష్క్రమణ

భారత స్టార్ సుమిత్ నగాల్‌కు వింబుల్డన్ టోర్నీలో షాక్ తగిలింది. తొలిసారి ఈ మెగాటోర్నీ మెయిన్ డ్రాకు అర్హత సాధించిన భారత కెరటం అనూహ్యంగా రౌండ్‌లోనే ఇంటిదారి పట్టాడు. సెర్బియాకు చెందిన మియోమిర్ కెక్మనోవిక్ ధాటికి నగాల్ చేతులెత్తేశాడు. హోరీహోరీగా జరిగిన మ్యాచ్‌లో 2-6, 6-3, 3-6, 4-6తో పరాజయం చెందాడు. ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించిన నగాల్ వింబుల్డన్‌లో బోణీ కొట్టలేకపోయాడు. తొలి సెట్ కోల్పోయినా పట్టుదలగా ఆడిన భారత ఆటగాడు రెండో సెట్ గెలిచాడు. ఆ తర్వాత వరుసగా రెండు సెట్లలో గట్టిగానే ప్రయత్నించాడు. కానీ, మియోమిర్ ఏ మాత్రం చాన్స్ ఇవ్వలేదు. ఆఖరి రెండు సెట్లను గెలుపొంది రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు.

## డబుల్స్‌లో ఆశలు

పురుషుల సింగిల్స్‌లో ఈమధ్యే అత్యుత్తమ ర్యాంక్(71) సాధించిన నగాల్ తన ఫేవరెట్ కాని గ్రాస్ కోర్టులో ప్రభావం చూపలేక మ్యాచ్ చేజార్చుకున్నాడు. సింగిల్స్‌లో ఓడిన అతడు డబుల్స్‌లో పతకంపై ఆశలు రేపుతున్నాడు. సెర్బియాకు చెందిన దసున్ లజోవిక్ %-% నగాల్ జోడీ తొలి పోరులో పెడ్రో మార్టినెజ్, జౌమె మునార్ జంటతో తలపడనుంది.



# బ్యాడ్మింటన్ ఆడుతూనే అనంతలోకాలకు

ఎన్నో ఆశలతో బ్యాడ్మింటన్ కెరీర్ ఎంచుకున్న ఓ అటగాడు అకస్మాత్తుగా తనువు చాలించాడు.

తాను ఎంతో ఇష్టపడిన బ్యాడ్మింటన్ ఆడుతూనే చైనాకు చెందిన 17 ఏండ్ల ఝూంగ్ ఝిజీ అనే యువ ఆటగాడు ప్రాణాలు కోల్పోయాడు. ఇండోనేషియాలో జరుగుతున్న ఆసియా జూనియర్ చాంపియన్‌షిప్స్ లో ఈ విషాదకర సంఘటన జరిగింది. జపాన్ ప్లేయర్ కజుమా కవానో తో తొలి మ్యాచ్‌లో ఝూంగ్ తలపడ్డాడు.

అయితే.. మ్యాచ్ జరుగుతుండగానే చైనా షట్లర్ కోర్టులో ఒక్కసారిగా కూలబడ్డాడు. అతడిలో కొంచెం కూడా కదలిక లేకపోవడంతో షాక్ తిన్న నిర్వాహకులు అతడిని హుటాహుటిన దగ్గర్లోని హాస్పిటల్‌కు తరలించారు. కానీ, గుండెపోటు కారణంగా ఝూంగ్ అప్పటికే ప్రాణాలు విడిచాడని డాక్టర్లు తెలిపారు. దాంతో, చైనా బ్యాడ్మింటన్‌లోలో తీవ్ర విషాదం నెలకొంది.

'చైనాకు చెందిన ఝూంగ్ అనే సింగిల్స్ ఆటగాడు కోర్టులోనే కుప్పకూలాడు. దాంతో, అతడిని వెంటనే దవాఖానకు తీసుకెళ్లాం. కానీ, అతడు మార్గంమధ్యలోనే మరణించాడని వైద్యులు చెప్పారు. ప్రపంచ బ్యాడ్మింటన్ ఓ ప్రతిభావంతుడిని కోల్పోయింది' అని జూలై 1 సోమవారం నాడు బ్యాడ్మింటన్ ఆసియా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండోనేషియాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి

# క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్

క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించింది. టీ20 ప్రపంకప్ గెలిచిన భారత జట్టు బెరిల్ హరికేన్ తుఫాను కారణంగా బార్బడోస్ లోనే చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. అయితే, వారంతా స్వదేశానికి వచ్చేందుకు లైన్ క్లియర్ అయ్యింది. బీసీసీఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో భారత జట్టు బార్బడోస్ నుంచి స్వదేశానికి బయల్దేరేందుకు సిద్ధమైంది.


తాజాగా అందుతున్న సమాచారం మేరకు.. టీమ్ ఇండియా జట్టు ఇవాళ సాయంత్రం 6 గంటలకు (స్థానిక కాలమానం ప్రకారం) బార్బడోస్‌లో బయల్దేరనుంది. బుధవారం సాయంత్రం 7:45 గంటలకు ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది. టీమ్‌ఇండియా క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ ప్రతినిధి బృందం, స్పోర్ట్స్ జర్నలిస్టులు అంతా కలిపి 70 మంది వరకు ఉన్నట్లు అంచనా. వీరందరూ కలిసి చార్టెడ్ విమానంలో స్వదేశానికి తిరిగి రానున్నారు.

కాగా, వెస్టిండీస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో శనివారం దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ నరాలుతెగే ఉత్కంఠతో హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో భారత్ 7 పరుగుల తేడాతో సఫారీలను మట్టికరిపించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. పొట్టి ఫార్మాట్ ఫైనల్ మ్యాచ్‌లో ఇంతవరకు ఇదే అత్యధిక స్కోరు. ఆ తరువాత బ్యాటింగ్‌కు దిగిన సఫారీలు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 169 పరుగులు మాత్రమే చేయగలిగారు.

దీంతో 17 ఏండ్ల (2007) తర్వాత టీ20 వరల్డ్ కప్‌ను భారత్ ముద్దాడింది. గత రెండు ప్రపంచకప్‌లలో తమను దెబ్బకొట్టిన ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ను ఇంటికి పంపిన రోహిత్ సేన.. ఫైనల్‌లో సమిష్టి ఆటతీరుతో సఫారీలను మట్టికరిపించింది. పురుషుల క్రికెట్‌లో భారత్ ఐసీసీ కప్‌ను అందుకోవడం ఇది నాలుగోసారి. వన్డే క్రికెట్‌లో రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన భారత్, పొట్టి ఫార్మాట్‌లో కూడా దానిని సమం చేసింది. దీంతో యావత్ భారతావని సంబురాల్లో మునిగి తేలుతోంది. ఇక సొంతగడ్డపై భారత జట్టుకు ఘన స్వాగతం పలికేందుకు యావత్ దేశం సిద్ధంగా ఉంది.

## చిగురుటాకులా వణుకుతున్న బార్బడోస్

బెరిల్ తుఫాన్‌తో బార్బడోస్ తీర ప్రాంతం చిగురుటాకులా వణుకుతున్నది. సముద్రతీర ప్రాంతం కావడంతో పాటు బలమైన గాలులకు తోడు భారీ వర్షంతో బార్బడోస్ నగరం తడిసి ముద్దయ్యింది. టైప్-4 తుఫాన్‌గా భావిస్తున్న బెరిల్ గంటకు దాదాపు 209 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో నగరం మొత్తం అధికారులు కర్ఫ్యూ విధించారు. భీకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో బయటికి ఎవరూ రావద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీనికి తోడు స్థానిక విమానాశ్రయం తుఫాన్‌తో జలమయమైంది. విమానాలు ప్రయాణం చేసేందుకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు.




# తుఫాన్‌లో టీమ్‌ఇండియా

- బార్బడోస్‌లో చిక్కుకున్న భారత క్రికెట్ జట్టు
- వర్షం, ఈదురుగాలులతో ప్రయాణానికి ఇబ్బంది
- హోటల్‌కే పరిమితమైన ప్లేయర్లు



బ్రిడ్జ్‌టౌన్(బార్బడోస్): భారత క్రికెట్ జట్టు బార్బడోస్ తుఫాన్‌లో చిక్కుకుంది. భారతీయుల సుదీర్ఘ కలను సాకారం చేసి స్వదేశంలో సగర్వంగా అడుగుపెడుదామనుకున్న టీమ్‌ఇండియాకు ఇబ్బందులు చుట్టుముట్టాయి. బెరిల్ తుఫాన్‌తో బార్బడోస్ తీర ప్రాంతం చిగురుటాకులా వణుకుతున్నది. సముద్రతీర ప్రాంతం కావడంతో పాటు బలమైన గాలులకు తోడు భారీ వర్షంతో బార్బడోస్ నగరం తడిసి ముద్దయ్యింది.

టైప్-4 తుఫాన్‌గా భావిస్తున్న బెరిల్ గంటకు దాదాపు 209 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తున్నాయి. దీంతో నగరం మొత్తం అధికారులు కర్ఫ్యూ విధించారు. భీకరమైన గాలులు వీస్తున్న నేపథ్యంలో బయటికి ఎవరూ రావద్దంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీనికి తోడు స్థానిక విమానాశ్రయం తుఫాన్‌తో జలమయమైంది. విమానాలు ప్రయాణం చేసేందుకు అనువైన వాతావరణం లేకపోవడంతో ఎయిర్‌పోర్ట్‌ను తాత్కాలికంగా మూసివేశారు.

ఈ కారణంగా ప్రస్తుతం హిల్టన్ హోటల్‌లో బస చేస్తున్న భారత క్రికెటర్లతో పాటు వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ అధికారులు హోటల్ గదులకు పరిమితమయ్యారు. సోమవారం తుఫాన్ తీరం చేరే అవకాశమున్న నేపథ్యంలో మంగళవారం తుఫాన్ ప్రభావం తగ్గే అవకాశాలు కనిపిస్తున్నట్లు తెలిసింది.


భారీ తుఫాన్ కారణంగా హోటల్ సిబ్బంది లేకపోవడంతో క్రికెటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కరెంట్ కూడా తీసేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతమే అక్కడే ఉన్న బీసీసీఐ కార్యదర్శి జై షా ఎక్స్‌లో స్పందిస్తూ 'బార్బడోస్‌లో చిక్కుకుపోయాం. తుఫాన్ సద్దుమణిగిన తర్వాత స్వదేశంలో ప్లేయర్ల సన్మానం గురించి ఆలోచిస్తాం' అని అన్నాడు.

## 70 మందితో చార్టెడ్ విమానంలో!

వాస్తవానికి ఆదివారమే న్యూయార్క్‌కు బయల్దేరాల్సి ఉన్నా..తుఫాన్ కారణంగా బార్బడోస్‌లోనే ఉండిపోయారు. ఉదయం సమయాన దక్షిణాఫ్రికా టీమ్..బార్బడోస్ నుంచి తిరుగు ప్రయాణమైంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం టీమ్‌ఇండియా క్రికెటర్లు, వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది, బీసీసీఐ ప్రతినిధి బృందం, స్పోర్ట్స్ జర్నలిస్టులు అంతా కలిపి 70 మంది వరకు ఉన్నట్లు అంచనా. వీరందరూ కలిసి చార్టెడ్ విమానంలో స్వదేశానికి వెళ్లేందుకు బోర్డు ప్రయత్నాలు చేస్తున్నది. ఎయిర్‌పోర్ట్ నుంచి క్లియరెన్స్ రాగానే ప్రయాణమయ్యేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బోర్డు వర్గాలు పేర్కొన్నాయి. మొత్తంగా భారత క్రికెట్ జట్టు.. క్షేమంగా చేరుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు


# సినిధాత్రి

## విజయ్ దేవరకొండ పీరియాడిక్ డ్రామా




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ పీరియాడిక్ డ్రామా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ గూఢచారి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఈ సినిమా ఇటీవల వైజాగ్‌లో 30 రోజుల షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. సముద్రం నేపథ్యంలో కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించారు. తాజా సమాచారం ప్రకారం తదుపరి షెడ్యూల్‌ను శ్రీలంకలో జరుపబోతున్నారని తెలిసింది. దాదాపు మూడు వారాల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం మొత్తం పాల్గొంటారని చెబుతున్నారు. ఈ సినిమాతో పాటు ప్రస్తుతం విజయ్ దేవరకొండ రెండు పాన్ ఇండియా ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్నారు. అందులో ఓ చిత్రాన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. రవికిరణ్ కోలా దర్శకుడు. గ్రామీణ నేపథ్య యాక్షన్ కథాంశమిది. మరో చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తుండగా రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహిస్తున్నారు. 1854-1978 మధ్య జరిగిన చారిత్రక యథార్థ ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.

## కార్తీతో హెచ్ వినోద్ ఖాకీ సీక్వెల్ ప్లాన్




కోలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ డైరెక్టర్ల జాబితాలో ఒకరు హెచ్ వినోద్ . స్టార్ యాక్టర్ కార్తీ తో తెరకెక్కించిన ఖాకీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ తెచ్చుకోవడమే కాదు.. డైరెక్టర్‌గా హెచ్ వినోద్‌కు సూపర్ క్రేజ్ సంపాదించి పెట్టింది. వలిమై, తునివు సినిమాలతో బాక్సాఫీస్ వద్ద తన మార్క్ చూపించిన ఈ దర్శకుడు ఇప్పటికే విజయ్‌తో కలిసి దళపతి 69 చేస్తుండగా.. త్వరలోనే ఈ మూవీతో బిజీ అవబోతున్నట్టు ప్రకటించాడు. తాజాగా హెచ్ వినోద్ కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. ఖాకీ 2కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడన్న వార్త ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. దళపతి 69 షూటింగ్ పూర్తయిన వెంటనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లనుందట. లేటెస్ట్ సమాచారం ప్రకారం మిడ్ 2026లో సీక్వెల్ షూటింగ్ మొదలు కానుంది. ఇదే నిజమైతే కార్తీ-వినోద్ కాంపౌండ్ నుంచి మరో బ్లాక్ బస్టర్ సినిమా రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నాడు ట్రేడ్ పండితులు, మూవీ లవర్స్. కార్తీ త్వరలోనే పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో రాబోతున్న సర్దార్ సీక్వెల్ సర్దార్ 2 షూట్‌లో జాయిన్ కాబోతున్నట్టు సమాచారం. మిషన్ కంబోడియా నేపథ్యంలో సర్దార్ 2 ఉండబోతుందని ఇప్పటికే తెలియజేశారు మేకర్స్ . సర్దార్ 2 షూటింగ్ చెన్నై, కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలో కొనసాగించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ కీలక పాత్రలో కనిపించబోతుంది. యువన్ శంకర్ రాజా మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కార్తీ మరోవైపు నలన్ కుమారస్వామి డైరెక్షన్‌లో వా వాథియారే సినిమా చేస్తున్నాడు

## హాట్ టాపిక్‌గా మిస్ యూనివర్స్ ఇండియన్ 2 క్యాలెండర్ సాంగ్




కమల్‌హాసన్ శంకర్ క్రేజీ కాంబోలో వస్తోన్న పాన్ ఇండియా మూవీ ఇండియన్ 2 . ప్రపంచవ్యాప్తంగా జులై 12న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. కమల్‌హాసన్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్ ఇప్పటికే షురూ అయ్యాయి. మేకర్స్ రిలీజ్ చేసిన పాటలకు మంచి స్పందన వస్తోంది. తాజాగా క్యాలెండర్ సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. వైరముత్తు రాసిన ఈ పాటను అనిరుధ్ రవిచందర్ కంపోజిషన్‌లో సువి, ఐశ్వర్య సురేశ్ పాడారు. ఈ పాటలో 2017 మిస్ యూనివర్స్ డెమి లెంగ్త్ లె టెబో మెరిసింది. ఈ భామ హాట్ హాట్ అందాలు ఆరబోస్తూ హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. కలర్‌ఫుల్‌గా సాగుతున్న క్యాలెండర్ సాంగ్‌పై మీరూ ఓ లుక్కేయండి మరి. ఇప్పటికే లాంఛ్ చేసిన ట్రైలర్‌కు మిక్స్‌డ్ టాక్ వస్తోంది. ఇండియన్ 2 నుంచి మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన గ్లింప్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. పాన్ ఇండియా స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీలో ఎస్‌జే సూర్య, బాబీ సింహా, సిద్దార్థ్, సముద్రఖని, లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం, మధుబాల, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్‌పై ఉదయనిదిస్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్నారు.



## ఇతర భాషల్లో నాని గరం గరం సాంగ్

న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.

## తంగలాన్ రిలీజ్‌పై నిర్మాత క్లారిటీ



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా తంగలాన్ హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా తంగలాన్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందనే దానిపై ఏదో ఒక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత ధనుంజయన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తమిళ సినిమాలో ఐకానిక్ మూవీగా నిలిచిపోనుంది. 18వ శతాబ్దం-19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్ కథ ఇది. చియాన్ విక్రమ్ యాక్టింగ్ మీ అందరినీ ఆశ్చర్యపరచడం పక్కా. సినిమా ఆగస్టు 15న వస్తుందంటూ క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు విక్రమ్ అభిమానులు. అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా తంగలాన్ ఉండబోతుందని గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో చూసిన సినీ జనాలు విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

## హైలైట్‌గా హీరో రామ్ డ్యాన్స్



రామ్ పోతినేని, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' మాస్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇప్పుడీ చిత్రానికి సీక్వెల్‌గా 'డబుల్ ఇస్మార్ట్' తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తొలి సింగిల్ 'స్టెప్పామార్'తో ప్రచారపర్వాన్ని మొదలుపెట్టారు. మణిశర్మ కంపోజ్ చేసిన ఈ గీతాన్ని భాస్కరభట్ల రచించారు. అనురాగ్ కులకర్ణి, సాహితి ఆలపించారు. హుషారైన బీట్‌తో పర్‌ఫెక్ట్ మాస్ నంబర్‌గా తెరకెక్కించిన ఈ గీతంలో హీరో రామ్ డ్యాన్స్ హైలైట్‌గా నిలిచింది. విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి. పూరి జగన్నాథ్ తనదైన శైలి మాస్, యాక్షన్ అంశాలతో రూపొందిస్తున్న ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పిస్తుందని చిత్రబృందం పేర్కొంది. సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్ కే నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచన-దర్శకత్వం: పూరి జగన్నాథ్.

## దళపతితో సందడి చేయనున్న సమంత



తమిళ సినీరంగంలో దళపతి విజయ్-సమంత జోడీని హిట్ పెయిర్‌గా అభివర్ణిస్తారు. వీరిద్దరూ కలిసి నటించిన మూడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సాధించాయి. దీంతో ఈ జంట వెండితెరపై మరోమారు సందడి చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో విజయ్ 69వ చిత్రంలో సమంత కథానాయికగా ఖరారైందని తమిళ ఫిల్మ్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతున్నది. దళపతి విజయ్ రాజకీయ అరంగేట్రానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తన చివరి చిత్రంగా 'విజయ్ 69'కు సన్నాహాలు చేస్తున్నారు. పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తారు. డీవీవీ దానయ్య నిర్మాత. ఇందులో విజయ్ యువ రాజకీయ నాయకుడిగా కనిపిస్తారని అంటున్నారు. ఈ చిత్రంలో కథానాయికగా సమంత దాదాపుగా ఖరారైందని, త్వరలో అధికారిక ప్రకటన వెలువడుతుందని సమాచారం. ప్రస్తుతం సమంత స్వీయ నిర్మాణ సంస్థలో 'మా ఇంటి బంగారం' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నది.

# మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్ ఇవే..!

మార్చిలోనే భానుడి ప్రతాపంతో ఎండ తాకిడి మొదలైంది. మధ్యాహ్న సమయంలో బయటకు రావాలంటే ప్రజలు భయపడే పరిస్థితి. వేసవి తాపం తీర్చుకునేందుకు జనం పండ్ల రసాలు వంటివి తీసుకోవడం సహజం. అయితే మధుమేహులు తమ షుగర్ లెవెల్స్ పెంచని సమ్మర్ డ్రింక్స్‌ను ఎంచుకోవడం మేలు. ఎలాంటి పరిస్థితులోనూ పండ్ల నుంచి తీసిన రసాన్ని మధుమేహులు తీసుకోరాదని బెంగళూర్‌కు చెందిన డైటీషియన్ నిధి నిగం హెచ్చరిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌లో పండులో ఉన్నంత ఫైబర్ ఉండదని దీంతో వెనువెంటనే షుగర్ లెవెల్స్ పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. అయితే ప్రత్యామ్నాయ సమ్మర్ పానీయాలతో మధుమేహులు తమ దాహార్తి తీర్చుకోవచ్చని సూచిస్తున్నారు.
దయాబెటిక్‌తో బాధపడేవారు వారి షుగర్ లెవెల్స్ పెరగకుండానే హైడ్రేట్‌గా ఉండేందుకు ఇంటి నుంచే కొన్ని సహజసిద్ధమైన, ఆరోగ్యకర కూలింగ్ డ్రింక్స్ తయారుచేసుకోవచ్చని డైటీషియన్ కవితా దేవ్‌గన్ చెబుతున్నారు. భోజనానికి ముందు ఈ సమ్మర్ డ్రింక్స్ తీసుకోవాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఇక మధుమేహులకు అనువైన సమ్మర్ డ్రింక్స్‌ను పరిశీలిస్తే..



**సబ్జా సీడ్స్‌తో కొబ్బరి నీరు,చియా సీడ్ డ్రింక్,కోకుమ్ షర్బత్,మజ్జిగ, క్రాన్‌బెర్రీ జ్యూస్,వెజిటబుల్స్ జ్యూస్**


# స్ట్రాబెర్రీస్, ద్రాక్ష తినేముందు ఇలా చేయండి..!

స్ట్రాబెర్రీస్, ద్రాక్ష సీజన్ ప్రారంభం కావడంతో వీటిని చాలా మంది ఆస్వాదిస్తుంటారు. అయితే వీటిని తినే ముందు కొన్ని జాగ్రత్తలు పాటించాలని వీటిని సరైన రీతిలో శుభ్రం చేయకుండా తీసుకుంటే గొంతు నొప్పి సహా పలు ఇన్ఫెక్షన్లు వెంటాడతాయని ఆరోగ్య సంరక్షకులు చందర్ అస్రానీ చెబుతున్నారు.
ఈ పండ్లపై మిగిలిఉండే ఎరువులు, రసాయనాలను తొలగించేందుకు ఉప్పు నీటిలో 20 నిమిషాల పాటు నానబెట్టి ఆపై డ్రై క్లాత్‌తో తుడిచిన తర్వాతే వాటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే అస్వస్థతకు లోనయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.



# సమతుల ఆహారమే.. మన ఆరోగ్యానికి హామీ

మన ఆరోగ్యానికి సమతుల ఆహారమే హామీ ఇస్తుంది. రోజువారీ భోజనంలో అన్నంతోపాటు ఐదు రకాల రంగురంగుల కూరగాయలను సమపాళ్లలో తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ఇలా చేస్తే తినే పళ్లాన్నే కాకుండా మన జీవితాన్నీ రంగులమయం చేసుకోవచ్చు, ఆరోగ్యంగా బతికేయొచ్చు.



### క్యారట్లు

128 గ్రాములు తీసుకోవాలి. వీటిలో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. రోజువారీగా అవసరమైన ఎ విటమిన్‌లో 119 శాతం దీన్నుంచి లభిస్తుంది. క్యాన్సర్ నివారణకు వీటిలో ఉండే బీటా కెరోటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్ దోహదపడుతుంది.



### పాలకూర

30 గ్రాములు తీసుకోవాలి. రోజువారీ విటమిన్ ఎ అవసరంలో 16 శాతం లభిస్తుంది. అలానే విటమిన్ కె 120 శాతం అందుతుంది. క్యాన్సర్ ముప్పును పాలకూర తగ్గిస్తుంది.



### బ్రకోలిజి

91 గ్రాముల బ్రకోలి నుంచి రోజువారీ విటమిన్ కె 77 శాతం లభిస్తుంది. విటమిన్ సి 90 శాతం అందుతుంది. అదనంగా ఫోలేట్, మాంగనీస్, పొటాషియం కూడా లభిస్తాయి. ఇది కూడా క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. గుండెజబ్బులకు సంబంధించిన ఇన్‌ఫ్లమేటరీ కారకాలను నియంత్రిస్తుంది.



### పచ్చి బటానీలు

160 గ్రాముల బటానీల్లో 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రొటీన్ ఉంటుంది. ఎ, సి, కె విటమిన్లు, రిబోఫ్లెవిన్, థయామిన్, నియాసిన్ లాంటి బి కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలేట్ సమృద్ధిగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి, ట్యూమర్ల ముప్పు తగ్గడానికి పచ్చి బటానీలు దోహదపడతాయి.

# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.
అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# ఈ డీటాక్స్ డ్రింక్స్‌తో అందం, ఆరోగ్యం సొంతం

ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలని కోరుకోని వారంటూ ఉండరు. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్‌కు విపరీతమైన ఆదరణ పెరుగుతోంది. ఆధునిక జీవనశైలిలో ఒత్తిడితో చిత్తయ్యే రోజుల్లో శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపే ప్రక్రియ డీటాక్స్ డ్రింక్స్‌తో సాధ్యం కావడంతో వీటిని తీసుకునేందుకు పలువురు ఆసక్తి చేపుతున్నారు.
డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరానికి సహకరించేందుకు మనం తీసుకునే ఆహారంలో మార్పులు తప్పనిసరని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. డీటాక్సిఫికేషన్ ప్రక్రియలో శరీరంలోని కీలక అవయవాలు శుభ్రం అవుతాయి. వందల ఏండ్లుగా డీటాక్సింగ్‌ను ఎందరో అనుసరిస్తున్నారని, ఇది ప్రాచీన థెరఫీ అని మ్యాగీ పనెల్ తన బుక్ ది డిటాక్స్ కుక్‌బుక్ అండ్ హెల్త్ ప్లాన్‌లో రాసుకొచ్చారు.
డీటాక్స్ జీర్ణ వ్యవస్థను శుభ్రం చేయడంతో పాటు శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను విసర్జించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో డీటాక్స్ డ్రింక్స్ ఆదరణ పొందుతున్నాయి. శరీరం నుంచి వ్యర్థాలను తొలగించకుంటే అది కడుపుబ్బరం, గ్యాస్, తలనొప్పి, మలబద్ధకం, చర్మ సమస్యల వంటి పలు ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రోజూ డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా బరువు తగ్గడం, జీవ క్రియల వేగం పెరగడం, జీర్ణశక్తి మెరుగవడం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. ఇక ప్రతిరోజూ మనం ఎలాంటి డీటాక్స్ డ్రింక్స్ తీసుకోవచ్చంటే..



**దానిమ్మ జ్యూస్,నిమ్మ, మింట్‌తో కొబ్బరి నీళ్లు,డీటాక్స్ పసుపు టీ,తేనె, నిమ్మ, అల్లం టీ ,ఆరెంజ్, క్యారెట్, అల్లం డీటాక్స్ డ్రింక్ లెమన్, మింట్ డ్రింక్,కీరా, మింట్ డ్రింక్,పింక్ సాల్ట్, అల్లం డీటాక్స్ వాటర్,జీరా వాటర్**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.
ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.
ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.
కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

# అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్యతరగతి, పేదలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్‌క్రైం టీమ్ సమర్ధవంతంగా పని చేస్తోందన్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్ధవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బ్జడెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని.. కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు.డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగాహన కల్పించాలని... అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్ల యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీవీ ఛానల్లు కూడా ఇలాంటి నేరాలపై అవగాహనకు సంబంధించిన ప్రకటనలు ప్రసారం చేయాలన్నారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని.. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని.. వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

- ఆగిపోయిన పల్లె ప్రగతి పనులు
- గ్రామపంచాయతీలకు నిధులు నిల్
- వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్న చలనం లేదు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. గత ఏడు నెలల నుంచి గ్రామపంచాయతీలకు ఏడు పైసలు కూడా విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం నిలిచిపోయింది. మలేరియా, డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్స్‌తో ప్రజలు బాధపడుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తెచ్చి పల్లెలను అద్దాల్లా మార్చారు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత లక్ష్యంగా బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభమంలో స్పెషల్ డ్రైవ్, మార్చి నెలలో మరో డ్రైవ్ చేసేవాళ్లం. దాంతో వైరల్ ఫీవర్స్‌ను అరికట్టగలిగాం.. అభివృద్ధి కూడా జరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు,జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామపంచాయతీ లు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజిల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డీజిల్ పోయిస్తున్నారు. నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి. బ్లీచింగ్ పౌడర్ నీళ్లల్లో కలపాలి. గడ్డి మందు లేదు. అస్తవ్యస్తం అయిపోయింది ప్రజా పాలన. పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు, ఏడాదికి రూ. 3,330 కోట్లు ఖర్చు పెట్టామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ నిధులన్నింటిని పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు కేటాయించ లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణాల్లో కూడా మున్సిపాలిటీలకు ఏడాదికి రూ. 1700 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి ఏడు నెలలు అయినా ఏడు పైసలు కూడా ఎందుకు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనుకుంటున్నారా..? మలేరియా, డెంగీ వంటి వైరల్ ఫివర్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు..? బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేశాం. దాదాపు ఈ రెండింటికి గత ఐదేండ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. ఏడు నెలల కాలంలో 20 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు కాంగ్రెస్ గవర్నమెంట్. ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా.. అని హరీశ్‌రావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కూడా ఏడు నెలలుగా జీతాలు అందడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ. పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారు. తమ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అనే ఒక కొత్త పోస్టును క్రియేట్ చేశారు. పారిశుధ్య నిర్వహణ, పల్లెల అభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకున్నాం. ఇప్పుడు ఆ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పల్లెలను గాడిన పెట్టండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ గెలిచి 15 ఏళ్లు అధికారంలో ఉంటది

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తదని, మరో 15 ఏళ్ళు అధికారంలో ఉంటదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక లక్షణం ఉందని, ఒకసారి అధికారంలోకి వస్తే పిచ్చిపిచ్చి పనులన్నీ చేసి ప్రజల చేత ఛీ అనిపించుకునేలా వాళ్ళు ప్రవర్తిస్తారని అన్నారు. గతంలో ఎన్టీఆర్ పాలన తర్వాత అలాగే జరిగిందని ఆయన గుర్తుచేశారు.

రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ జడ్పీ చైర్మన్లతో మంగళవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జడ్పీ చైర్మన్లు అందరూ రాష్ట్రం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని, విజయవంతంగా పదవీకాలాన్ని పూర్తి చేసినందుకు అందరికీ శుభాకాంక్షలని చెప్పారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో ఒకసారి నిలిచిన తర్వాత అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల కోసం పని చేసేటోళ్లే నిజమైన రాజకీయ నాయకులని కేసీఆర్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నీ సవ్యంగా నడిచాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంటు, తాగునీటి ఇబ్బందులతోపాటు శాంతి భద్రతల సమస్య తలెత్తి మతకల్లోలాలు కూడా చెలరేగడం బాధ కలిగిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

అప్పుడు ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నప్పటికీ శాంతి భద్రతల సమస్య ఎందుకు వస్తున్నదో ఆలోచించాలని కేసీఆర్ అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని పేర్కొన్నారు. పార్టీ నాయకులను సృష్టిస్తుంది కాని నాయకులు పార్టీని సృష్టించరని, మంచి యువ నాయకత్వాన్ని తయారు చేస్తామని పేర్కొన్నారు. అత్యున్నత పదవులు అనుభవించి పార్టీని వీడుతున్న వారిని 'నాలుగు రోజులు పదవులు లేకపోతే ఉండలేరా..?' అని ప్రజలే అసహ్యించుకుంటున్నారని చెప్పారు. రాజకీయాల్లో ఉన్న వాళ్లకు సౌజన్యం, గాంభీర్యం ఉండాలని.. అలా కాకుండా కొందరు కేసీఆర్ ఆనవాళ్లను చెడిపేస్తామంటున్నారని, కేసీఆర్ తెలంగాణ తెచ్చిండు కాబట్టి మరి దాన్నే చెడిపేస్తరా అని ఆయన ప్రశ్నించారు.

తాము అధికారంలోకి వచ్చినంక గతంలో వైఎస్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ , ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలను పేర్లు మార్చకుండా ఇంకా బాగా అమలు చేశామని గుర్తుచేశారు. తెలంగాణ వచ్చే నాటికి చెట్టుకొకడు పుట్టకొకడు అయ్యిండనే బాధతో వ్యవసాయాన్ని స్థిరీకరణ చెయ్యాలని రైతుబంధు పథకాన్ని అద్భుతంగా రైతులందరికీ అందించామన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం రకరకాల కారణాలతో అసలు ఆ పథకానికే ఎగనామం పెట్టే ప్రయత్నం చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు ఏడాది పొడవునా పంటలను సాగు చేస్తూనే ఉంటారని, సాగు లెక్కలు ఇతరత్రా కారణాలు చూపుతూ రైతుబంధును అమలు చేస్తే అవినీతి మొదలైతదని అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కొంచెం సమన్వయంతో ఓపిక పట్టాలని కోరారు.

మరో రెండేళ్లలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగే అవకాశం ఉందని, తెలంగాణలో నియోజకవర్గాల సంఖ్య 160 వరకు పెరగొచ్చని కేసీఆర్ అన్నారు. మహిళలకు కూడా ఎక్కువ అవకాశాలు వస్తాయన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం ఇంకా జరగాల్సి ఉన్నదని, ఈసారి బీఆర్ఎస్ తరపున ఎవరికి బీ ఫామ్ దక్కితే వాళ్లదే విజయమని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కొంచెం కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. పార్టీ అన్ని స్థాయిల్లోని కమిటీల ఏర్పాటు ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. సోషల్ మీడియాను కూడా పటిష్టంగా తయారు చేస్తామన్నారు. బంగ్లాదేశ్‌లో హష్మీ అనే ఒక ప్రొఫెసర్ పేద మహిళల కోసం 71 వేల పొదుపు సంఘాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకున్న విధానం గురించి, జీరో పొల్యూషన్ నగరాల్లో అక్కడి మేయర్లు ప్రజల్లో మమేకమైన విధానం గురించి కేసీఆర్ వివరించారు.

# నీట్‌పై ఈరోజైనా చర్చించడి

- విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి
- ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

# లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు..నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు.

హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు

# ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం

- సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట
- దాదాపు 87మంది మృతి చెందినట్లు గుర్తింపు
- సమీప ఆస్పత్రులకు క్షతగ్రాత్రుల తరలింపు
- ప్రధాని మోడీ, సిఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి
- సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు



**లక్నో,నేటిధాత్రి:**
ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.

# ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ

## 3035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి




**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషాలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు

# అక్రమ మైనింగ్ వ్యవహారం

## ఈడి ముందు హాజరయిన ఎమ్మెల్యే మహిపాల్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. మైనింగ్ తవ్వకాల్లో అక్రమాలు పాల్పడ్డారంటూ ఎమ్మెల్యేపై ఈడీ కేసు నమోదు చేసింది. అలాగే మైపాల్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇళ్లలో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు మహిపాల్ ఇంట్లోనూ అధికారులు తనిఖీలు చేశారు. దాదాపు రూ.300 కోట్ల రూపాయల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లే విధంగా చేశారని ఆరోపించారు.వారం రోజుల క్రితం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డితో పాటు సోదరుడి ఇంట్లో ఈడీ సోదాలు నిర్వహించింది. మైనింగ్ తవ్వకాల్లో ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించకుండా ఎగ్గొట్టారని ఆరోపణలు వచ్చాయి. సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్ పేరుతో మహిపాల్ రెడ్డి వ్యాపారం నిర్వహిస్తున్నారు. దాదాపు రూ.39 కోట్ల రూపాయల వరకు టాక్స్ ఎగ్గొట్టారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. మైనింగ్‌లో వచ్చిన లాభాలన్నీ రియల్ ఎస్టేట్‌తో పాటు బినామీ పేర్లతో వ్యాపారాలు కొనసాగించినట్లు తెలుస్తోంది. సంగారెడ్డి పటాన్‌చెరు పరిసర ప్రాంతాల్లో మహిపాల్ సోదరులు మైనింగ్ నిర్వహించినట్లు సమాచారం.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999